




Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

శుక్రవారం, 19 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 42 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


## కాంగ్రెస్ వైపు వైసీపీ సీనియర్ల చూపు!!

### పార్టీ మారేందుకు రెడీ అవుతున్న నేతలు

### కాంగ్రెస్ అగ్ర నాయకులతో సంప్రదింపులు

**ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోర ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లును కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఈ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ అసలైన గేమ్ ఛేంజర్‌గా నిలిచారు. పొత్తులో భాగంగా జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లోనూ అభ్యర్థులు విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో గత ఎన్నికల్లో 151 సీట్లలో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన వైసీపీ.. తీవ్ర ప్రజాగ్రాహానికి లోనై కేవలం 11 సీట్లలో మాత్రమే విజయం సాధించగలిగింది.**

అమరావతి,జూలై18(సూర్యవాస్తవం): 2019 ఎన్నికల్లో 22 పార్లమెంట్ స్థానాలకు గెలుచుకున్న ఆ పార్టీ ఈసారి నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలైయ్యాయి. ఊహించని రీతిలో వైసీపీ ఓటమి పాలుకావడం ఇప్పుడు ఆ పార్టీ నేతలకు పెద్ద సంకటంగా మారింది.ఎన్నికల్లో ఓడిపోవడంతో చాలామంది నేతలు పార్టీ మారేందుకు రెడీ అవుతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైసీపీ సీనియర్ నాయకులంతా కూడా కాంగ్రెస్ పార్టీలో చేరాలని చూస్తున్నారని తెలుస్తోంది. ఐదేళ్ల పాటు పార్టీలోనే ఉంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉ ంటుందని, వ్యక్తిగతంగా , రాజకీయంగా , ఆర్థికంగా అన్ని



విధాలుగా ఇబ్బందులు తప్పవని భావిస్తున్న చాలామంది నేతలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం. గతంలో కాంగ్రెస్ లో కీలకంగా వ్యవహరించిన వారు ఇప్పుడు మళ్ళీ చేరితే ఎలా ఉంటుందనే దానిపైన అంచనాలు వేసుకుంటున్నారట. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుండడం, ఏపీలో షర్మిల కాంగ్రెస్ తరుపున యాక్టివ్ పాలిటిక్స్ చేస్తుండటంతో మెజార్టీ నేతలు ఆ పార్టీలో చేరేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారట. గతంలో కాంగ్రెస్ నుంచి వచ్చిన సీనియర్ మిగతా 2లో..

## సుప్రీంకోర్టులో నూతన న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ :జులై 18
సుప్రీంకోర్టు జడ్జీలుగా జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్.మహదేవన్‌లు బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ గురువారం వారితో



ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్త నియామకాలతో మూడు నెలల తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 34కి చేరింది. ఏప్రిల్ 11న జస్టిస్ అనిరుద్ధబోస్ వేసవి సెలవులకు కొద్ది రోజుల ముందు జస్టిస్ ఎ.ఎస్.బోపన్నలు పదవీ విరమణ చేయడంతో రెండు పోస్టులు ఖాళీ అయ్యాయి. మిగతా 2లో..

## శాంతి భద్రతలకు.. పూర్తి భరోసా

### చట్టాన్ని ఉల్లంఘిస్తే సహించేది లేదు..

### హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత



సూర్యవాస్తవం, విజయవాడ ప్రతినిధి:– రాష్ట్రంలో శాంతి భద్రతలకు (లా అండ్ ఆర్డర్) ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి వారు ఎవరైనా ఉపేక్షిం చేది లేదని ముఖ్యమంత్రి అన్నారని మంత్రి శ్రీమతి అనిత తెలిపారు. క్రిమినల్స్ ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణన లోకి తీసుకునే ప్రసక్తే లేదని, శాంతి భద్రతల (లా అండ్ ఆర్డర్) పరిరక్షణ కోసం మిగతా 2లో..

## రాష్ట్రాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

**తమను కలిసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కేంద్ర మంత్రుల హామీ**

**రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి వివరించిన సత్య కుమార్**

**కేంద్రం నుంచి అన్ని విధాల సహకరిస్తామని భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రులు**



న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ రాష్ట్రాభివృద్ధి కోసం గురువారం పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన జౌళి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్, అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలను కలిశారు. ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి మిగతా 2లో..

## తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

### ప్రత్యేకపూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ

### స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన అధికారులు

పూరీ,జూలై18(సూర్యవాస్తవం): పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మరోసారి మిగతా 2లో..

## ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

**పరీక్షా కేంద్రం, నగరాల వారిగా వివరాలు ఇవ్వండి**

**ఎన్‌ఎటిని ఆదేశించిన సుప్రీం కోర్టు**



న్యూఢిల్లీ,జూలై18(సూర్యవాస్తవం): నీట్–యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం.. సుప్రీం కోర్టు..పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని

## దొరకని ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ

### ముమ్మరంగా గాలింపు చేపట్టిన పోలీసులు

### ఎంపీడీఓ అదృశ్యంపై సిఎం చంద్రబాబు ఆరా

### కటుంబ కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి భరోసా

### ఘటనపై దర్యాప్తు చేస్తామని వెల్లడి

### దర్యాప్తుచేసి వివరాలు వెల్లడించాలని కలెక్టర్‌కు ఆదేశం

భీమవరం,జూలై18(సూర్యవాస్తవం): నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. విజయవాడ లోని ఏలూరు కాలువలో రెండు రోజులుగా పోలీసులు గాలింపు చేపట్టారు. ఎంపీడీవో చివరిసారిగా మిగతా 2లో..

మచిలీపట్నం రైల్వేస్టేషన్ నుంచి నేరుగా మధురానగర్ స్టేషన్‌లో దిగినట్లు పోలీసులు గుర్తించారు. రైల్వేస్టేషన్ నుంచి కాల్వకట్ట వరకు సుమారు 2 కిలోమీటర్లు ఆయన నడిచినట్లు చెప్పారు. అర్ధరాత్రి సమయంలో కాలువలోకి దూకి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫోన్ సిగల్ ఆధారంగా ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఒక వ్యక్తి నీళ్లలో దూకినట్లుగా పెద్దగా శబ్దం వచ్చిందని మిగతా 3లో..





## వినుకొండలో దారుణం..

### నడిరోడ్డుపై యువకుడి నరికివేత..!

### వినుకొండ హత్యలో రాజకీయం లేదు

### ఇద్దరి మధ్య వ్యక్తిగత కక్షలతోనే హత్య

### పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు

అమరావతి,జూలై18(సూర్యవాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో ఓ వ్యక్తిని నడిరోడ్డుపై నరికివేశాడో యువకుడు.. ఈ ఘటన పల్నాడు జిల్లా వినుకొండలో చోటు చేసుకుంది. పట్టణంలో నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి మరో వ్యక్తిని దారుణంగా హత్య చేయడం తీవ్ర కలకలం సంచలనం కలిగించింది.. వ్యక్తిగత కక్షలతో రషీద్ అనే వ్యక్తిపై జిలాని అనే యువకుడు కత్తితో దాడి చేశాడు.. చేతులపై, మెడపై, తలపై ఇలా విచక్షణా రహితంగా దాడి చేస్తూ.. ప్రాణం పోయే వరకు నరికి హత్య చేశాడు%ొ% అయితే దాడి చేస్తుంటే, కనీసం రోడ్డుపై వెళ్లేవారు కానీ, స్థానికులు కానీ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు.. దీంతో అందరూ చూస్తోందగానే రషీద్ అనే వ్యక్తి ప్రాణం మిగతా 2లో..

## రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది

**హత్యలు, హత్యాచారాలు అంటూ జగన్ ఆవేదన**

**వినుకొండ హత్య పరాకాష్ట అంటూ ట్వీట్**

**వినుకొండ ఘటనపై వైకాపా దొంగ ఏడ్పులు**

**హతుడు..హంతకుడు.. ఇద్దరూ వైకాపా వారే**

**వ్యక్తిగత కక్షలే హత్యకు కారణం**

**వైసిపి విమర్శలపై టిడిపి ఎదురుదాడి**

అమరావతి,జూలై18(సూర్యవాస్తవం): రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాపోయారు. మిగతా 2లో..

## 17 యూనివర్సిటీలకు కొత్త వీసీలు

అమరావతి,జూలై18(సూర్యవాస్తవం): ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కేంద్రాలుగా మారిన విశ్వవిద్యాలను ప్రక్షాళన చేసే దిశగా కూటమి సర్కార్ ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పలు యూనివర్శిటీలకు ఇన్ చార్జ్ వీసీలను నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 2లో..

## పిన్నెల్లికి కోర్టు షాక్

### బెయిల్ పిటిషన్ తిరస్కరణ

నెల్లూరు/అమరావతి,జూలై18(సూర్యవాస్తవం): మాచర్లలో జరిగిన ఘటనలపై వైసీపీ మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి కోర్టు బెయిల్ నిరాకరించింది. నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా షాక్ తగిలిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మరోసారి కూడా బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానం నిరాకరించింది. మిగతా 2లో..

## జగన్ పాలనలో శాంతిభద్రతలు నిర్వీర్యం



**రాషట్రంలో అరాచకశక్తులు రాజ్యమేలాయి**

### హోంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి,జూలై18(సూర్యవాస్తవం): సైకో జగన్ పాలనలో శాంతిభద్రతలను.. ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసునని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కొన్ని అరాచక శక్తులు తమ ప్రభుత్వ హయాంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు.. అదుపులో ఉంటాయని ప్రజలకు తెలుసునని అన్నారు. గత ఐదేళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు, పవన్ వంటి నేతలకే ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల వ్యక్తులకు మిగతా 3లో..

## యూపిలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్ రైలు

### నలుగురు మృతి, 20మందికి పైగా గాయాలు

లక్నో,జూలై18(సూర్యవాస్తవం): మరోరైలు పట్టాలు తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్– డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి మిగతా 2లో..

## ఆగష్టు 15న రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తాం

### మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి,జూలై18(సూర్యవాస్తవం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను ఆగష్టు 15 తేదీన ప్రారంభిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. 2. 25 లక్షల మంది అన్నార్తుల ఆకలి తీర్చేలా వీటిని మొదలు పెడుతున్నాం.. మొత్తం 203 క్యాంటీన్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం.. గత ప్రభుత్వ మిగతా 3లో..



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## సుప్రీంకోర్టులో నూతన న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి..

ఐదుగురు సభ్యులో కూడిన సుప్రీంకోర్టు కొలీజియం జులై 11న జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్.మహదే వాన్‌ల పేర్లను ప్రతిపాదించగా.. వారం రోజులలోపే కేంద్ర ప్రభుత్వం నియామకాలకు అనుమతినిచ్చింది. సుప్రీంకోర్టులో తొలిసారి ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌కు ప్రాతినిధ్యం దక్కిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రానికి చెందిన జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ మొదటిసారి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## రాష్ట్రాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఈ మూడు ప్రదేశాల ప్రత్యేకతలను జౌళి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ కు వివరించారు. రాష్ట్రంలో చేనేత వస్త్రాల ఉత్పత్తులు పెంచేందుకు చేయూత నివ్వాలని, ధర్మవరంలో సిల్క్ పార్క్, మంగళగిరి లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు. సత్య కుమార్ గారి ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించి త్వరలో అమరావతికి వచ్చి అన్ని అంశాలపై చర్చిస్తామని గిరిరాజ్ సింగ్ హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు , చేనేతను ప్రోత్సహించేందుకు, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరచడానికి అన్ని చర్యలు తీసుకుంటానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు సత్యకుమార్ వెల్లడించారు. కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను కలసి గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, పర్యావరణ ఉల్లంఘనలు జరిగాయని ఆ వివరాలు భూపేంద్ర యాదవ్ కి సత్య కుమార్ అందజేశారు. విశాఖపట్నం రుషి కొండ పై పర్యావరణ ఉల్లంఘన చేయడమే కాకుండా వందల కోట్లు ఖర్చు పెట్టి ఒక కుటుంబం కోసం ప్యాలెస్ కట్టారని, ఆ విషయాన్ని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అమరావతి సహా, రాష్ట్రంలో కీలకమైన ప్రాజక్టులకు పర్యావరణ అనుమతులు మంజూరులో జాప్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రుషికొండ వ్యవహారం తన దృష్టికి వచ్చినట్లు భూపేంద్ర యాదవ్ చెప్పారని సత్య కుమార్ వెల్లడించారు. కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీను కూడా కలసి గత ఐదేళ్ళలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. అమరావతికి అనుసంధానం అయ్యే జాతీయ రహదారుల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని , జాతీయ రహదారులకు అనుసంధానం అయ్యే రాష్ట్ర రహదారుల అభివృద్ధికి కూడా నిధులు విడుదల చేసే అవకాశాలను పరిశీలించాలని సత్య కుమార్ కోరారు. గత ఐదేళ్ల కాలంలో కేంద్రం విడుదల చేసిన నిధులు పక్కదారి పట్టించడంపై గడ్కరీకి వివరాలు అందించారు. తన నియోజకవర్గ కేంద్రం ధర్మవరం నుంచి బెంగళూరుకు జాతీయ రహదారి అనుసంధానానికి అనుమతులు ఇచ్చినందుకు నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు, విజయవాడ వెస్ట్ బైపాస్ పనులు అవకాశం ఉన్నంత త్వరగా మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాలు పై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని, గత ఐదేళ్ల విధ్వంసం తన దృష్టికి వచ్చినట్లు సత్య కుమార్ తో ఆయన చెప్పారు. కేంద్ర మంత్రులతో పాటు పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ సహా పలువురు పార్టీ పెద్దలతో కూడా సత్య కుమార్ యాదవ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, నెల రోజుల ప్రభుత్వ పనితీరు, సంక్షేమ కార్యక్రమాలు, హామీల అమలు వివరాలను పార్టీ పెద్దలకు ఆయన వివరించారు.

# సుపరిపాలనకు మరో ముందడుగు

**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరో మంచి ఆలోచన..**

**: జిల్లాలో అన్ని శాఖల పరిధిలో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యం**

**: 103 శాఖలు రోజువారి నివేదికలు అందించాలి**

**: ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలపై రోజు మానిటరింగ్ చేయాలి**

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

అనంతపురం, జులై 18 : టౌన్ సూర్య వాస్తవం
జిల్లాలో సుపరిపాలనలో మరో అడుగు ముందుకు వేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరో మంచి ఆలోచనకు బీజం వేశారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యంగా జిల్లాలో ఉన్న దాదాపు 103 శాఖల పరిధిలో రోజువారి నివేదికలు అందించేవిధంగా చర్యలు చేపట్టారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు, తదితర అంశాలపై రోజు మానిటరింగ్ చేసేలా దృష్టి సారించారు. ప్రతిరోజు డ్రైవ్ చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీని ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఉంటుందని ఆలోచించి రోజువారి నివేదికలను అన్ని శాఖలు అందించేలా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టారు.

– ఈ విషయమై గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇతర కార్యక్రమాలు, తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న




దాదాపు 103 శాఖలు కూడా రోజువారి నివేదికలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలపై రోజు మానిటరింగ్ చేయాలన్నారు. కొన్ని కార్యక్రమాలపై ప్రతిరోజు ఫాలోఅప్ చేయాలని, రోజు డ్రైవ్ చేపట్టడం ద్వారా ఆయా శాఖల పరిధిలో మంచి ఫలితాలు వస్తాయన్నారు. రోజువారిగా రెవెన్యూ సర్వీసెస్, డ్వామా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు, పలు శాఖల పరిధిలో కొన్ని కార్యక్రమాలను సమీక్ష చేయడం జరుగుతుందని, అలా కాకుండా అన్ని శాఖల పరిధిలోనూ రోజు మానిటరింగ్ చేయడం ద్వారా తాజాగా ( అప్ టు డేట్) వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. రోజువారి నివేదికలు అందించడం వల్ల జిల్లా పనితీరు మరింత మెరుగుపడుతుందన్నారు. ఆయా శాఖల పరిధిలో సీజన్లో ఆ జరగాల్సిన పని జరగాలని, అందరూ అనుకున్నంత వేగంగా పనిచేస్తే జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఆయా శాఖల పరిధిలో ఆన్లైన్ పోర్టల్ కు సంబంధించి కూడా రిపోర్టులు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారి అంటే చాలా బాధ్యత ఉన్న హోదా అని, మంచి సాధన, కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడం ద్వారా మీకు ఇచ్చిన హోదాకు న్యాయం చేయాలని, అందరికీ క్రమశిక్షణ ఉండాలన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో ఎలాంటి పథకాలు ఉన్నాయి అనేది ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వివిధ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి అనేక పథకాలు ఉన్నాయని, వాటికి సంబంధించి డైలీ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ చేసి వివరాలు అందించాలన్నారు. అన్ని శాఖల పరిధిలో ప్రొఫార్మా ద్వారా ఆన్లైన్ రిపోర్ట్ కార్యక్రమం ఉండకపోయినా ఇది సీజన్ కాదు అనే నిల్ రిపోర్ట్ కూడా ఇవ్వాలన్నారు. జిల్లాలో మొత్తం 103 శాఖలను లిస్ట్ అవుట్ చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖలు సమానంగా పనిచేయాలని, ఉన్నతాధికారులు అడిగినా అడగకపోయినా అందించాలన్నారు. వెంటనే రోజువారి నివేదికలను 24 గంటల్లోగా అన్ని శాఖలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ పథకాలపై అవగాహన కల్పించుకోవాలని, నివేదికలను అందించేందుకు ప్రణాళిక పక్కాగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోజువారి నివేదికలు అందించడం ద్వారా అధికారులు మరోచోటకి మారినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. వచ్చే సోమవారం నుంచి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షను నిర్వహిస్తామన్నారు.

– లిఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ ఖాన్, మైన్స్ డిడి నాగయ్య, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, చేనేత జౌళి శాఖ ఏడి అప్పాజీ, మార్కెటింగ్ ఏడీ చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిసిఓ అరుణకుమారి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిపిఎం ఆనంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ చంద్ర, డీఆర్డీఏ ఏపిడి ఈశ్వరయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 17 యూనివర్సిటీలకు కొత్త వీసీలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలోని 17 యూనివర్శిటీలకు ఇన్ ఛార్జ్ లుగా పలువురు అధ్యాపకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలో ఐదు యూనివర్శిటీ చట్టాల ప్రకారం వీరి నియామకాలు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఇన్ ఛార్జ్ వీసీగా ప్రొఫెసర్ చిప్పాడ అప్పారావు, అనంతపురం ఎస్కేయూ వీసీగా ప్రొఫెసర్ బి అనిత, విశాఖ ఆంధ్రా వర్శిటీ వీసీగా ప్రొఫెసర్ గొట్టాపు శశిభూషణ్ రావు, గుంటూరు నాగార్జున వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ కంచర్ల గంగాధర్, అనంతపురం జేఎన్టీయూ వీసీగా హెచ్. సుదర్శనరావు, తిరుపతి పద్మావతి మహిళా వర్శిటీ వీసీగా ప్రొఫెసర్ వి.ఉమ, విజయనగరం జేఎన్టీయూ గురజాడ వర్శిటీ వీసీగా ప్రొఫెసర్ డి రాజ్యలక్ష్మిని నియమించారు. కాకినాడ జేఎన్టీయూ వీసీగా ప్రొఫెసర్ కేవీసీజీ మురళీకృష్ణ, రాజమండ్రి ఆదికవి నన్నయ్య వర్శిటీ వీసీగా ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు, నెల్లూరు విక్రమ సింహపురి వర్శిటీ వీసీగా ప్రొఫెసర్ సారంగం విజయభాస్కర్ రావు, బందరు కృష్ణావర్శిటీ వీసీగా ఆర్ శ్రీనివాసరావు, కర్నూలు రాయలసీమ వర్శిటీ వీసీగా ఎన్టీకే నాయక్, కుప్పం ద్రవిడ వర్శిటీ వీసీగా దొరైస్వామి, కడప వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్శిటీ వీసీగా విశ్వనాథ క్షుర్, ఒంగోలు ఆంధ్రకేసరి వర్శిటీ డీవీఆర్ మూర్తి, కర్నూలు అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ వీసీగా పటాన్ షేక్ షావల్లీ ఖాన్, కడప యోగి వేమన వర్శిటీ వీసీగా కె. కృష్ణారెడ్డి నియమితులయ్యారు.

# వినుకొండలో దారుణం..

మొదటిపేజీ తరువాయి..

కోల్పోయాడు.. ఇక, స్థానికులు సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సీరియస్‌గా స్పందించారు.నడిరోడ్డుపై హత్యా ఘటనపై ఎస్పీ మాట్లాడుతూ.. రషీద్ అనే వ్యక్తి ని జిలాని అనే యువకుడు నరికి హత్య చేశాడన్నారు.. ఈ హత్యకు కారణం ఇద్దరికి వ్యక్తిగత ఘర్షణలు ఉన్నాయని.. దీనిలో ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేదని స్పష్టం చేశారు జిల్లా ఎస్పీ.. వినుకొండలో జరిగిన దారుణ హత్య నేపథ్యంలో, పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం అని.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు ఎస్పీ శ్రీనివాసరావు. . ప్రత్యర్థి అతడిని కత్తితో నరికి చంపాడు. ఈ ఘటనపై పల్నాడు జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు స్పందించారు. వినుకొండలో వ్యక్తిగత కక్షలతోనే హత్య జరిగిందని అన్నారు. ఇద్దరి మధ్య వ్యక్తిగత కారణాలు వల్ల మాత్రమే ఈ హత్య జరిగిందని, ఈ హత్య కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. హత్య చేసిన జిలానీ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. హత్య నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వినుకొండ పట్టణంలో 144 సెక్షన్ విధించామని వివరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని వార్నింగ్ ఇచ్చారు. కాగా ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై అందరూ చూస్తుండగా షేక్ రషీద్ అనే యువకుడు ముండ్లమూరు బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బయటకు వస్తుండగా... అదే సమయంలో హతుని మాజీ మిత్రుడు, పట్టణానికి చెందిన షేక్ జిలానీ కత్తితో రషీద్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. చేతులు, తల, మెడపై కత్తితో కొట్టాడు. రషీద్ చెయ్యి తెగి రోడ్డుపై పడిపోయింది. ఈ ఘటనను హత్యారాజకీయం చేయాలని భావించిన విపక్ష వైసీపీ.. ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయంటూ ప్రచారానికి దిగింది. సోషల్ మీడియా వేదికగా ఫేక్ పోస్టులు పెడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్పందించారు.

## తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

మొదటిపేజీ తరువాయి..

తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి...ఈ పక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో...రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్ధం చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు. లోపల గది తెరిచేందుకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశించినట్లు సీఏవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆరోజు సమయం సరిపోవకపోవడంతో ఆభరణాల తరలింపు పక్రియ చేపట్టకుండా ఆపేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక...మరమ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు. జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో...జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చారని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహారాజులు జగన్నాథుడికి భారీ సంపదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి... రత్న భాండాగారం మరమ్మతులు పూర్తయిన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు...

## రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది

మొదటిపేజీ తరువాయి..

వినుకొండలో నడిరోడ్డులో జరిగిన హత్యాకండపై గురువారం ట్విట్టర్ వేదికగా జగన్ స్పందిస్తూ లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. వైయస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందన్నారు. నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ట అంటూ విరుచుకు పడ్డారు. నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాల న్నింటినీ నిర్వీర్యం చేశారన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని, హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును గట్టిగా హెచ్చరిస్తున్నానన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రి మోడీ, హోంమంత్రి మంత్రి అమిత్‌షాకి ఈ సందర్భంగా జగన్ విజ్ఞప్తి చేశారు. వైయస్సార్‌సీపీ కార్యకర్తలెవ్వరూ అధైర్యపడొద్దని అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వినుకొండలో టీడీపీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన రషీద్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను అంటూ జగన్ ట్వీట్ చేశారు. బుధవారం రాత్రి పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో షేక్ రషీద్ అనే యువకుడి దారుణ హత్య ఘటనపై విపక్ష వైసీపీ చేస్తున్న నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ స్పందించింది. పొద్దున్నే 3 గంటలకు ఫోన్ చేసి బాబాయ్‌ని చంపేసి.. చంద్రబాబు చంపాడని పేపర్‌లో వేసిన నీచచరిత్ర వీళ్లదని టీడీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏది జరిగినా ముందు టీడీపీ మీద తోసేయటమే పనిగా పెట్టుకున్నారని మండిపడింది. తప్పు ఎవ్వడు చేసినా తప్పే... తప్పు చేసిన వాడిని కూడా కఠినంగా శిక్షించాలి. 5 ఏళ్లు విచ్చలవిడిగా రెచ్చిపోయిన ఈ వైసీపీ సైకోలకి పట్టిన మదం దించి, గంజాయిని అరికట్టటం, వైసీపీ సైకోలు చేసే ఈ దారుణాలు ఆపటడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని టీడీపీ తేల్చి చెప్పింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించింది. హతుడు షేక్ రషీద్, చంపిన వ్యక్తి షేక్ జిలానీ ఇద్దరూ వైసీపీ వారేనని, వీరిద్దరూ వినుకొండలో రౌడీగా చెలామణి అవుతున్న వైసీపీ నేత పీఎస్ ఖాన్‌కు ప్రధాన అనుచరులు అనే విషయాన్ని పేర్కొంది. జగన్ రెడ్డికి ఈ పీఎస్ ఖాన్ ప్రధాన అనుచరుడు అని మండిపడింది. ఈ మేరకు ఓ దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని తెలుగు దేశం పార్టీ 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది. కాగా షేక్ రషీద్ హత్యను తెలుగుదేశం పార్టీ మీదకు నెట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం మొదలుపెట్టింది. గురువారం ఉదయం ఎక్స్ వేదికగా ఆంధ్రప్రదేశ్‌ను రక్షించాలంటూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును ట్యాగ్ చేసి వైసీపీ పోస్ట్ పెట్టింది. తాము కూడా భారతదేశంలో భాగమేనంటూ పేర్కొంది. కాగా వారిద్దరూ మిత్రులే... మరో పేరుమోసిన రౌడీకి ప్రధాన అనుచరులే. రాజకీయ పార్టీ వైసీపీతో అంటకాగిన వారే. ఎన్నికల ముందు ఇద్దరి మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు పొడసూపాయి. ఆ గొడవులు చివరికి బుధవారం రాత్రి నడిరోడ్డుపై, అందరూ చూస్తుండగా కత్తులతో నరుక్కునే వరకూ దారితీశాయి. హతుడు షేక్ రషీద్(25) ముండ్లమూరు బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి బయటకు వస్తున్నాడు. అదే సమయంలో హతుని మాజీ మిత్రుడు, పట్టణానికి చెందిన షేక్ జిలానీ కత్తితో రషీద్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. చేతులు, తల, మెడపై కత్తితో కొట్టాడు. రషీద్ చెయ్యి తెగి రోడ్డుపై పడిపోయింది.

## శాంతి భద్రతలకు.. పూర్తి భరోసా

మొదటిపేజీ తరువాయి..

కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులు రక్షణ కల్పించాలని, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని, ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ, విద్యా, పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ కు కమిటీని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారాలకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించ నున్నట్లు మంత్రి శ్రీమతి అనిత తెలిపారు.

## ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. 'నీట్- యూజీ' సంబంధిత పిటిషన్‌లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని సందర్భంగా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవల పట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే, గుజరాత్‌లో అలాంటిదేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్ లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇతర కేంద్రాలు, దేశవ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది.

## యూపిలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్ రైలు

మొదటిపేజీ తరువాయి..

బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ వైపు వైసీపీ సీనియర్ల చూపు!!

మొదటిపేజీ తరువాయి..

నాయకులు ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతూ ఉండడంతో , మళ్ళీ వారంతా తమకున్న పరిచయాలతో కాంగ్రెస్ అగ్ర నాయకులతో సంప్రదింపులు చేస్తూ, పార్టీలో చేరేందుకు ఆసక్తి



చూపిస్తున్నారట.ఇప్పటికే వైసీపీలోని సీనియర్ నాయకులను కాంగ్రెస్ వైపు తీసుకొచ్చే విధంగా కెవిపి రామచంద్ర రావు తెర వెనుక తతంగం నడిపిస్తున్నట్లు సమాచారం. ఇదే గనుక జరిగితే ఇప్పటికే అనేక కష్టాల్లో ఉన్న వైసీపీ మరిన్ని రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## పార్టీ సభ్యత్వం చేపట్టిన జనసేన

గుంటూరు,జూలై 18(సూర్యవాస్తవం):గురువారం నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన చేపట్టింది. తొమ్మిది లక్షల క్రియాశీల సభ్యత్వాన్ని సాధించడమే పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమా సభ్యత్వంతో పాటు కుటుంబసభ్యులకు బీమా రక్షణ కల్పిస్తున్నారు. జులై 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. టీడీపీ, బీజేపీలతో కలిసి జనసేన కార్యకర్తలు పనిచేయాలని.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాదెండ్ల పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పార్టీ వీడి వెళ్లిన వారిపై నాదెండ్ల పరోక్ష కామెంట్స్ చేశారు

# పిన్నెల్లికి కోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు బిగ్ షాక్ తగిలినట్లయ్యింది. కాగా.. ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా పిన్నెల్లి ఉన్నారు. ఈవీఎం ధ్వంసం, సీఐపై దాడి, టీడీపీ ఏజెంట్లపై దౌర్జన్యానికి పాల్పడిన కేసుల్లో జూన్-26న నరసరావుపేటలో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో ఆయన వేసిన పిటిషన్లు పలుమార్లు తిరస్కరణకు గురయ్యాయి. ఆ వెంటనే పోలీసులు రంగంలోకి దిగి.. అరెస్ట్ చేశారు. పోలింగ్ రోజు, ఆ తర్వాత మొత్తం పిన్నెల్లిపై 14 కేసులు నమోదయ్యాయి. వీటిలో మూడు హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేస్తున్న సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది కాబట్టి పిన్నెల్లిపై పోలీసులు అరెస్టు చేయగలిగారు. అదే గనుక ఈ దృశ్యాలు బయటకు రాకుంటే పిన్నెల్లి చేసిన సవాలక్ష పాపాల్లాగే ఈ నిజం కూడా సమాధి అయిపోయేదే. ఎన్నికలు జరిగిన మే 13వ తేదీన కేపీ గూడెం, రాయవరం పోలింగ్ బూత్‌లపై దాడులు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న టీడీపీ ఏజెంట్లపై హత్యాయత్నం చేశారు. పోలింగ్ రోజున పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, పాలువాయి గేటు పోలింగ్ కేంద్రానికి తాను వెళ్లలేదని, ఈవీఎం పగులగొట్టలేదని, అసలు నంబూరి శేషగిరిరావు ఎవరో తనకు తెలియదని పోలీసు విచారణలో పిన్నెల్లి చెప్పడం గమనార్హం. అసలు ఆరోజు తన వెంట గన్‌మెన్ కూడా లేరని చెప్పారాయన. మొత్తానికి చూస్తే.. పిన్నెల్లికి ఇప్పట్లో బెయిల్ వచ్చే పరిస్థితి కనిపించట్లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు.



# రైతు రుణమాఫీతో సమర్థత చాటుకున్న రేవంత్

## హామీలను గట్టెక్కించే యత్నంలో ఆచితూచి అడుగు
## కెసిఆర్ ప్రభుత్వంతో పోలిస్తే ..సత్తా చాటుకునే నేతగా గుర్తింపు

హైదరాబాద్,జూలై18(సూర్యవాస్తవం): ఏడు నెలలైనా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెట్టారు. ఇంకెప్పుడు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు ప్రకటన రావడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందడం లేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. గురువారం ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేనులోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో రుణమాఫీని ఎప్పుడు, ఎలా చేస్తారో చెప్పలేని వారు ఇప్పుడు విమర్శలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉ ఒడటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని భావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి ఇమేజ్ అమాంతం పెరిగిందనే చెప్పాలి. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదికగా రేషన్ కార్డునే



చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబం లో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. కానీ ఆయన ఉ ద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు..ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలిసిందే. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది. రైతుల రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరం ఉందని అంచనా ఉండగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పక్కా ప్రణాళికలతో ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసేలా చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నిరూపించుకున్న ఘనత దక్కించుకున్నారు.

# జగన్నాథ ఆలయంలో రాజకోట రహస్యం

## ఎన్నో విశేషాలకు నిలయం పూరీక్షేత్రం

భువనేశ్వర్,జూలై18(సూర్యవాస్తవం): భారతీయ-సంస్కృతిలో అదో అద్భుతం. అలాంటి పుణ్యక్షేత్రం ఇప్పుడు అపూర్వమైన భాండాగారాంతో ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. రత్నభాండాగారాన్ని తెరిచి, రహస్య ప్రదేశాలకు తరలించారు. ఇందులో సొమ్ము ఎంతటి విలువ కలిగి ఉందో అన్నది చర్చగా మారింది. నిజానికి పూరీ క్షేత్రం అంతా అద్భుతమే. పౌరాణిక- చారిత్రిక ప్రాధాన్యం కలిగిన పుణ్యక్షేత్రం. పూరీ. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒకానొక దివ్యయాత్రా ధామం. అక్కడ విగ్రహం నుంచి ప్రసాదం వరకూ అంతా విశిష్టమే. ఆషాడ మాసంలో జరిగే జగన్నాథ రథయాత్ర మహిమ కూడా అలాంటిదే. మన సంస్కృతీ- సంప్రదాయాల కూ ఇక్కడి యాత్రకూ సంబంధమేంటి? జగన్నాథుడు దేవేరులతో కాక సోదర-సోదరీ మణులతో దర్శనమిస్తాడు ఎందుకు.. వైష్ణవాలయాల్లో పూరీ జగన్నాథ్ కి విశిష్ట స్తానముంది. ఆదిశంకరుల వారి దృష్టిలో ఈ క్షేత్రానికి విశేష ప్రాముఖ్యత వుంది. 17వ శక్తి పీఠంగా ఇక్కడి విమలాదేవి పూజలందు కుంటోంది. శివకేశవ తత్వానికి ప్రతీక. వైష్ణవ శక్తికి కేంద్రంగా భక్తుల నీరాజనాలందుకుంటోన్న వైభవ క్షేత్రం పూరీ. ప్రతి హిందువూ తన జీవితకాలంలో ఒక్కసారైనా దర్శించి




తీరాలనుకునే ఒకానొక దివ్యధామం. చార్ ధామ్ క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైంది.జగన్నాథ రథయాత్ర విశేషాల సమాహారం. అందులో ప్రతిదానికీ ఓ వైశిష్ట్యం వుంది. రథయాతల్రో జగన్నాథుని రథాన్ని 'నందిఘోష్' గా వ్యవహరిస్తారు. ఎరుపు, పసుపు రంగులతో చేయబడిన దివ్య వస్త్రాలతో అలంకరించబడిన ఈ రథం 45 అడుగుల ఎత్తు కలిగి ఉ ంటుంది. దీనికి పదహారు చక్రాలుంటాయి. బలభద్రుడి రథాన్ని 'తాళ్‌ధ్వజ్' పేరుతో పిలుస్తారు. ఎరుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న దివ్య వస్త్రాలతో దీన్ని అలంకరిస్తారు. దీని ఎత్తు 44 అడుగులు. తాళ ధ్వజ్ కు 14 చక్రాలు ఉంటాయి. అదేవిధంగా సుభద్రాదేవి రథాన్ని 'దర్ప దళన' అంటారు. ఈ రథానికి 12 చక్రాలుంటాయి. జగన్నాథుడు ఎన్ని ఆటంకాలనైనా దాటుకుని తన భక్తజనాన్ని కలుసుకోడానికి పెద్ద పెద్ద చక్రాలను రథానికి పూన్చుకుని అంగరంగ వైభవంగా వస్తాడు. అందుకే వాటికి 'జగన్నాథ రథచక్రాల్' అన్న పేరొచ్చింది. పూరీ జగన్నాథ ఆలయ గోపురపు అంచు మీద.. సుదర్శన చక్రం దర్శనమిస్తుంది. ఇది నారాయణ రూపంలో నాలుగోది. దీనిపై ఒక పసుపు జెండా ఎగురుతూ కనిపిస్తుంది. దీనిలోని ఎరుపు గుర్తు జగాన్నాథుడు ఆలయంలోనే వున్నాడని సూచిస్తుందని భావిస్తారు. పూరీ ఎంతటి ప్రసిద్ధ క్షేత్రమంటే, ఇప్పటి వరకూ ప్రతి హైందవ మతాచార్యుడూ ఈ క్షేత్ర దర్శనం చేశారు. ఒక్క మాధవాచార్యులు తప్ప.. ఈ క్షేత్రాన్ని ప్రముఖ ఆచార్యులందరూ దర్శించారు. ఆదిశంకరాచార్యులు ఇక్కడ గోవర్ధన మఠాన్ని స్థాపించారు. అలాగే రామానుజాచార్య, నింబర్కాచార్యలతో పాటు గుడియ వైష్ణవ మతానికి చెందిన అనేక మతాలను ఇక్కడ చూడవచ్చు. శ్రీపాద వల్లభాచార్య కూడా పూరీని సందర్శించి నప్పుడు.. ఇక్కడ తన బైఠకాన్ని ఏర్పరుచుకున్నారు. గురునానక్, కబీర్, తులసీదాస్ లు కూడా ఈ స్థలాన్ని దర్శించిన ఆధారాలున్నాయి. ఇలాంటి విశేషాలకు తోడు ఇప్పుడు రత్నభాండాగారం తోడయ్యింది. దానిని వెలికితీస్తే కోట్ల రూపాయల సంపద బయటకు వస్తుంది.



# సంపాదకీయం

## అబద్ధాలు ప్రచారంలో ఆరితేరారు !

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని నడిసంద్రంలో వదిలేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో భయపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారీ లెక్కలతో పబ్బం గడిపారే తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి పాటుపడలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబ సభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేసుకుంటూ..ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ నడుం బిగించింది. రైతురుణమాఫీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల్లో చిత్తశుద్ది ఉంది. ఎందుకంటే ఈ హామీ అమలు కోసం వారు నానా తంటాలు పడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచీ రాష్ట్ర పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళికలను రూపొందిస్తోంది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

వసతి గృహాలలో పరిసరాలను పరిశుభ్రత చేసుకోవాలని కొనంపేట డాక్టర్ సిద్దయ్య పేర్కొన్నారు. బుధవారం ఏపీ మోడల్ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు భోజనం ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని ఆరోగ్య సూత్రాలు పాటించాలని సిబ్బందికి సూచించారు.అన్నం వండే పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.దోమల నివారణకు కిటికీలకు నెట్ ఏర్పాటు చేసి దోమలను నివారించాలన్నారు.ఉదయం, సాయంత్రం స్నానాలు చేయాలని,బాలికలు బహిష్ట సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, వార్డెన్ పెద్దక్క, వైద్య సిబ్బంది కుమారి, ఉ మామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు



## రక్తహీనత లోపించడం వలన బిడ్డలోని సామర్థ్యాలు తెలివితేటలు తగ్గుతాయి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

గర్భవతుల్లో రక్తహీనత లోపించడం వలన పుట్టబోవు బిడ్డలో




సామర్థ్యాలను తెలివితేటలు తగ్గుతాయని అన్నమయ్య జిల్లా శిశు సంక్షేమ శాఖ పీడి శశికళ పేర్కొన్నారు.అస్పిరేషనల్ బ్లాకులో సంపూర్ణత అభియాన్ లో భాగంగా గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో గర్భవతులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పిడి శశికళ మాట్లాడుతూ గర్భవతులకు ఎత్తు, బరువులు కొలిచి కిరీటంతో గర్భవతులను అలంకరణ చేసి టి.హెచ్.ఆర్ పౌష్టికాహారాన్ని తీసుకుంటే బిడ్డ క్షేమంగా ఉండాలని ఆమె తెలిపారు.18 సంవత్సరాల లోపు గర్భం ధరిస్తే 80 శాతం బిడ్డ చనిపోయే పరిస్థితి ఉ ఒటుందని తల్లికి కూడా ప్రాణాపాయం ఉ ఒటుందన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే 34 శాతం పొడవు తక్కువ, 37 శాతం బరువు తక్కువ ఉండటం వలన శిశువు మరణాలు ఎక్కువగా ఉంటాయని ఆమె అన్నారు. ఆహార పదార్థాలలో మార్పులు తప్పనిసరిగా మార్చుకోవాలి అన్నారు. రాగి జావా, రాగి ముద్ద, అటుకులు పాయసం, రాగి రొట్టె తీసుకుంటే మంచి పోషకాలు లభిస్తాయన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు తాగించాలన్నారు.మంచి పోషకాహారం తీసుకుంటే కాన్పు సులభంగా ఉ ఒటుందన్నారు.గర్భవతులు ఎక్కువగా ఆకుకూరలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, నీతి అభియోగ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, సూపర్వైజర్లు దాద్ భీ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగష్టు 15న రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తాం

మొదటిపేజీ తరువాయి..

హాయంలో అన్నిటినీ గోదాములుగా, సచివాలయాలుగా, బ్లీచింగ్ నిల్వ కేంద్రాలుగా వాడుకున్నారు.. అన్నా క్యాంటీన్ల నిర్వహణకు టెండర్లను పిలిచాం.. గతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ రుచికరమైన భోజనం అందించింది..

అదే రూ. 5 చొప్పున భోజనం, టిఫిన్లను అందిస్తాం.. ఎక్కడా ధర పెంచడం లేదు అని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.ఇక, రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా వ్యాప్తి చెందుతోంది అని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. 106 మున్సిపాలిటీలు, 17 కార్పొరేషన్లలో మురుగు కాల్వలు సిల్టు తీయమని ఆదేశాలు జారీ చేశాం.. కార్పొరేషన్లు మినహా 106 మున్సిపాలిటీల్లో డ్రెయిన్లల్లో సిల్ట్ తీసేందుకు 50 కోట్ల రూపాయలను ఇచ్చాం.. సిల్ట్ తీయడంతో పాటు 24 గంటల్లో దాన్ని తరలించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. సిల్ట్ తీసి డ్రయిన్ దగ్గరే ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటాం.. చెత్త పన్ను అంశంపై సీఎంతో మాట్లాడి తదుపరి నిర్ణయం తీసుకుంటాం.. గతంలో ఆస్తి పన్ను భారీగా పెంచారు.. 2014- 19 మధ్య ఎలాంటి ఆస్తి పన్నులను పెంచలేదు.. అన్ని అంశాలపై సమీక్ష చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## జగన్ పాలనలో శాంతిభద్రతలు నిర్వీర్యం

మొదటిపేజీ తరువాయి..

అప్పీల్ చేస్తున్నా అనవసరంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే టీడీపీ, వైసీపీ నేతలు గుర్తించాలని అన్నారు.. పార్టీల కార్యకర్తలు సంయమనం పాటించాలని చెప్పారు. జగన్ రాష్ట్రపతికి, హోంమంత్రికి రాసే లేఖలో తన బాబాయ్ హత్య కేసు, డాక్టర్ సుధాకర్ హత్యలను ప్రస్తావించాలని అన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన కేసు సహా వివిధ ఘటనలను కూడా ప్రస్తావించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోందని అన్నారు. దేనికైనా సమయం వస్తుందని అన్నింటిపైన చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు సీఎం అయ్యారంటేనే.. శాంతిభద్రతలు అదుపులో ఉ న్నట్లు అని చెప్పారు. గతంలో దిశా యాప్‌ను మగవాళ్లతోనూ డౌన్‌లోడ్ చేయించారని గుర్తుచేశారు. అత్యాచార ఘటనల నియంత్రణకు పోలీసు, విద్యాశాఖలతో స్పెషల్ డ్రైవ్ చేపడతామని అన్నారు. గతంలో నేరస్తుడు దొరికినప్పుడు వేలిముద్రలు తీసుకుని అతను ఎన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నారో ఆరా తీసేవారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## దొరకని ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ

మొదటిపేజీ తరువాయి..

స్థానికులు చెబుతున్నారు. తండ్రి ఆచూకీ కోసం బుధవారం ఆయన కుమారులు ఏలూరు కాల్వ కట్టపైనే ఎదురుచూశారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కేసరపల్లి నుంచి విజయవాడ వైపు గాలిస్తున్నారు. రెండు బోట్లలో 30 మంది సిబ్బంది ఇందుకోసం పనిచేస్తున్నారు. రోవైపు ఎంపీడీవో అదఅశ్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ కేసు విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. అదఅశ్యానికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. నర్సాపురం ఎంపీడీఓ వెంకటరమణారావు కుటుంబసభ్యులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. 4 రోజుల నుంచి ఆచూకీ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యులకు సీఎం ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. రమణారావు చివరిగా ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఏం చెప్పారు..? ఆయన ఒత్తిడికి గురవ్వడానికి గల కారణాలు ఏంటి..? అని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలు విషయాలను సీఎంకు.. ఆయన కుటుంబ సభ్యులు నిశితంగా వివరించారు. కొద్ది రోజులుగా వెంకటరమణారావు తీవ్ర ఒత్తిడితో ఉన్నారని ఎంపీడీఓ సతీమణి సునీత తెలిపారు. ఉద్యోగ సంబంధిత విషయాల్లో ఇబ్బంది పడ్డారన్నారు. ఆమెతో పాటు, కుమారుడు సాయిరాంతో ఫోన్‌లో చంద్రబాబు మాట్లాడారు. గతంలో ఎప్పుడైనా ఏవైనా అంశాలు మీ దృష్టికి తెచ్చారా అని సీఎం అడిగారు. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నిజాయితీ పరుడు, సమర్థుడైన అధికారి ఆచూకీ లేకుండా పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. వెంకట రమణారావు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబం వద్ద ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణితో కూడా మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15న రాత్రి మచిలీపట్నం రైల్వేస్టేషన్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఎంపీడీవో వెంకటరమణా రావు పెట్టారు. ఆ తర్వాత టికెట్ తీసుకుని రైలు ఎక్కేశారు. దీనికి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను పోలీసులు సంపాదించారు. ఇక ఆయన విజయవాడలో రైలు దిగారు. ఆయన ఫోన్ సిగ్నల్స్ మాత్రం ముత్యాలంపాడు వద్ద ఆగిపోయాయి. ఈ ముత్యాలంపాడుకు సమీపంలోనే ఏలూరు కాలువ ఉండడంతో దానిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 16వ తేదీ వెంకటరమణారావు పుట్టినరోజు కావడంతో అదే రోజున 'ఈ రోజు నా పుట్టిన రోజు. నేను చనిపోయే రోజు కూడా' అదే అంటూ కుటుంబ సభ్యులకు మెసేజ్ పెట్టారు. తనను తాను మాజీ విప్ ప్రసాదరాజు ఇబ్బంది పెడుతున్నారని.. కాబట్టి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్టుగా కుటుంబసభ్యులకు ఎంపీడీవో వాట్సాప్‌లో నోట్ పంపారు. బోటింగ్ కాంట్రాక్టర్‌ను రూ.55లక్షలు ఫెర్రీ లీజు బకాయిలు చెల్లించాలని అడిగితే బెదిరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. గత చీఫ్ విప్ ప్రసాదరాజు అండదండలతోనే వారు డబ్బులు చెల్లించలేదని, గత మూడున్నర నెలల నుంచి నిందితులు తీవ్రంగా ఇబ్బందులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మాటలు కాదు.. చేతల్లో తన మార్క్ ను చూపిస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం జూలై 17 టౌన్ సూర్య వాస్తవం

నగర పాలక సంస్థలలో వైసీపీ హయాంలో జరిగిన అవినీతి పై జిల్లా




కలెక్టర్ కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

జాయింట్ కలెక్టర్ తో కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టనున్నట్లు తెలిపిన జిల్లా కలెక్టర్

పదేళ్లుగా ఉన్న ఎన్టీఆర్ మార్గ్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు..

ఎమ్మెల్యే దగ్గుపాటి ఇవాళ జిల్లా కలెక్టర్ ను కలిసి పలు అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ఎన్టీఆర్ మార్గ్ లో వివాద స్థలానికి పరిహారం వచ్చేలా చర్యలు

సెంట్రల్ పార్క్ స్థలంలో ఆక్రమణలు తొలగించేలా చర్యలు

డంపింగ్ యార్డ్, మొక్కల పెంపకంలో అవినీతి పై త్వరలో విచారణ జరుగుతుందన్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

## చిత్తూరు జిల్లా సహకార కేంద్రబ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

బంగారుపాల్యం సూర్య వాస్తవం న్యూస్ జూలై 18.

చిత్తూరు జిల్లా బంగారుపాల్యం మండల గ్రామ ప్రజలకి బ్యాంకులో ఉండే బంగారు రుణాల పైన తక్కువ వడ్డీ సేవలు వ్యవసాయ రుణాల పైన తక్కువ వడ్డీలు ,ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమయోజన పథకం ,సురక్ష భీమయోజన పథకం ,అటల్ పెన్షన్ యోజన పథకం ,డిజిటల్ లావాదేవీల , సైబర్ క్రైమ్ మోసల్ గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎంపీ రూరల్



ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత మేజిక్ షో ద్వారా,పాటల ద్వారా ,మాటల ద్వారా ప్రజలకి అర్థం అయ్యే రీతిలో తెలియజేయడం జరినది.ఇందుకు బ్రాంచి మేనేజర్ గంగి రెడ్డి , హెడ్ ఆఫీస్ అధికారులు గిరివానీ రోహిత్, అక్రమ్ భాష గ్రామ ప్రజలు బ్యాంకు సిబ్బంది కళాజాత బృందం సభ్యులు మేజీసియన్ విజయ్,డప్పు చిరంజీవి వెంకటేష్ పాల్గొనడం జరిగింది

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ రాయలసీమ జోన్ సెక్రెటరీ చిన్నపరెడ్డి

కడప సూర్య వాస్తవం ప్రతినిధి

గుంటూరు నగరంలో ఏ కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో చిన్నపరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ మంచి పేరు తేవాలి అలాగే కష్టపడి మన అసోసియేషన్ను ముందుకు తీసుకెళ్లాలి ఇది ప్రతి



సభ్యులు ఇందులో ఉండే రాష్ట్ర జిల్లాల కమిటీలు కష్టపడి పని చేయాలి, కష్టపడితేనే ఏదైనా సాధిస్తాం,మన అసోసియన్ పేరు మంచిగా కొనసాగాలి,ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు హాజరయ్యారు, వాళ్లు కూడా మాట్లాడినారు హెూటల్ అసోసియేషన్ తరపు నుండి ఒక కొన్ని ఎజెండాలు పెట్టారు,ఎమ్మెల్యేలు కూడా మనకు హామీ ఇచ్చారు,మేము ప్రభుత్వానికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది.ఈ సమావేశంలో అధ్యక్షులు మరియు సెక్రెటరీలు జాయింట్ సెక్రెటరీలు సభ్యులు పాల్గొన్నారు

## నూతన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును ఘనంగా సన్మానించిన సయ్యద్ సలావుద్దీన్.

కడప సూర్య వాస్తవం

: కడప జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంఘ సేవకులు సయ్యద్ సలాఉద్దీన్ మర్యాద పూర్వకంగా



కలిసి దుశ్శాసలువ తో ఘనంగా సన్మానించి పూలే బొకే తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కడప నగరం జనాభా వేగంగా పెరిగి పోవడం వలన ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.యువత మితి మీరిన వేగంతో టూ వీలర్స్ నడపడం తో ఇతర వాహనదారులు,పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.ఆటోలకు ఆటో స్టాండ్ లు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ కు ఇబ్బంది కల్పింకుండా చూడాలన్నారు.ఎక్కువగా మైనర్ బాలబాలికలు వాహనాలతో రోడ్లపైకి.రావడం,వాహనం నడుపుతూ త్రిబుల్ డ్రైవింగ్,ఫోన్ లో మాట్లాడుతు వాహనం నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు.అలాగే రాత్రి పోలీస్ గస్తీ లేదు.సర్కిళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిఫ్ ఉర్దూ ఛానల్ చీఫ్ సర్దార్,హఫీజ్,షాబుద్దిన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# బంగాళా ఖాతంలో అల్పపీడనం.. ఏపీ,యానంలో భారీ వర్షాలు

సూర్య వాస్తవం, విజయవాడ:-

మధ్యబంగాళాఖాతము మరియు అనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాత ప్రాంతంలో గురువారం అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం మధ్య-ట్రోపోఆవరణము వరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళే కొలది నైరుతి వైపు వంగి ఉంటుంది . ఇది మరింత గుర్తించబడిన అల్పపీడనముగా బలపడి రాబోయే రెండు రోజుల్లో వాయువ్య దిశగా ఒడిశా తీరం వైపు కదులుతుంది .నిన్నటి ఋతుపవన ద్రోణి సగటు సముద్ర మట్టం వద్ద ఇప్పుడు జైసల్మేర్, కోట, గుండా వెళుతుంది. మరియు గుణ, మండల, పెంద్ర రోడ్డు, గోపాల్‌పూర్ ఆగ్నేయ దిశగా మధ్య బంగాళాఖాతము మరియు అనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాత ప్రాంతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం వరకు మరియు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు వరకు విస్తరించి ఉంది. నిన్నటి షీర్ జోన్/ గాలుల కోత సుమారుగా 20ళీ%చీ% సగటున సముద్ర మట్టానికి 3.1 %డ% 5.8 కి.మీ మధ్య ఎత్తుతో దక్షిణం వైపు వంగి ఉంటుంది.

రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు :-

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు యానాంలో భారీ వర్ష సూచన-

రాష్ట్రంలో ప్రధానంగా రెండురోజుల పాటు,

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది .

భారీ నుండి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉన్నది .



ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది .బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటరుల వేగముతో వీచే అవకాకాశముంది.

ఎల్లుండి :-

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది .

భారీ వర్షాలు ఒకటి లేక రెండు చోట్లతో పాటు భారీ వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశము ఉన్నది

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది .బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటరుల వేగముతో వీచే అవకాకాశముంది.

దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ లో కొన్నిచోట్ల,

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది .

భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది .బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటరుల వేగముతో వీచే అవకాకాశముంది.

రేపు బీ-

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది .

భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటరుల వేగముతో వీచే అవకాకాశముంది.

ఎల్లుండి :-

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది .

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .

ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

గురువారం ఆంధ్ర ప్రాంతంలో కొన్ని చోట్ల

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసాయి.

ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచినట్లు సమాచారం.

నేడు (శుక్రవారం):-

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది . భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .

ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

రేపు:-

తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

# సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

నల్లచెరువు జులై 18 సూర్య వాస్తవం

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు మేలు చేయాలని సంకల్పిస్తే అదే బాటలో ప్రజలకు మరింత మెరుపైన సేవలు అందించాలని సచివాలయ వ్యవస్థను ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం పాటిస్తున్నారు.కానీ కొంతమంది సచివాలయ ఉద్యోగుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పలువురు వాపోతున్నారు. మండలంలోని ఓరవాయి గ్రామ పంచాయతీలో ఉన్న సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడం వలన ఓరవాయి గ్రామ ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఈ సచివాలయం మండల కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతో సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించకుండా వారికి తీరిక వేళల్లో వచ్చి ముఖం చూపెడుతూ వెళ్లిపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కార్యదర్శి సైతం సమయపాలన పాటించడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఉదయం 10 గంటలకు రావాల్సిన సిబ్బంది 10:30 నుండి 11 గంటల పైన అయినప్పటికీ ఒక్కొక్క రోజు రావడం లేదని తెలుపుతున్నారు.

సచివాలయాలు వచ్చాక గ్రామంలోనే తమ పనులు సులభంగా పూర్తవుతాయని అనుకున్నామని,నేడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు సచివాలయ ఉద్యోగుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయ ఉద్యోగులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది.కానీ కొంతమంది ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడం వలన సచివాలయ వ్యవస్థకు నీరుగారుతోందని పలువురు వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు




పరిరక్షించి సచివాలయ సిబ్బంది సమయానికి వచ్చేలా చర్యలు తీసుకుని గ్రామస్తులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## విజయసాయిపై.. జర్నలిస్టు సంఘాల మండిపాటు..

సూర్యవాస్తవం, విజయవాడ,జూన్ 18:

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివిధ ఛానళ్లు, పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్లు తీవ్రంగా ఖండిస్తున్నాయి. పెద్దల సభలో సభ్యులుగా ఉండి ఒక కమిటీకి చైర్మన్ గా వ్యవహరిస్తూ ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్న వ్యక్తి వ్యక్తిగత దూషణలకు పాల్పడడం, కించపరిచే వ్యాఖ్యలు చేయడం, మీడియాలో పనిచేసే వ్యక్తుల పట్ల చులకన భావం తో కూడిన వ్యాఖ్యలను చేయడం విచారకరం. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి జర్నలిస్టుల పట్ల చేసిన వ్యాఖ్యలపై తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ఫెడరేషన్ రాజ్యసభ చైర్మన్ కు లేఖ పంపిస్తోంది. మహిళలకు సంబంధించిన అంశాలు, వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన అంశాలు ప్రస్తావించే సందర్భంలో మీడియా సంయమనంతో వ్యవహరించాలని, వృత్తి విలువలకు భంగం కలిగించని రీతిలో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## డెంగు, మలేరియా, టైఫాయిడ్ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డెంగు, మలేరియా, టైఫాయిడ్ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నమయ్య జిల్లా డీసీహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్ పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి కమ్యూనిటీ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా పనిచేశారు.ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్లు సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి పరికరాలు అందుబాటులో ఉన్నాయని సాధ్యమైనంతవరకు వేరే ఆసుపత్రికి రేఫర్ చేయొద్దు అన్నారు.రోగుల గదులు, ఓపి పాయింట్,ఎక్రే గది,ఈసీజీ ల్యాబ్ ,ఆరోగ్యశ్రీ గదులను పరిశీలించారు.గర్భవతులు



ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళనివ్వకుండా కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరపాలన్నారు.కాన్పుల సంఖ్య పెంచాలని వైద్యులు రాత్రి వేళల్లో అందుబాటులో ఉండి రోగులకు అత్యవసర సేవలు అందించాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం అవుతున్నాయని దీనివలన వాంతులు, విరేచనాలు ఎక్కువగా అవుతాయని వీటిపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. గుండె నొప్పితో ఎవరైనా ఆసుపత్రికి వస్తే వారిని బయటి ఆసుపత్రికి రెఫర్ చేయకుండా వైద్యం చేయాలని ఇంజక్షన్ అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు.పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణమంతా కూడా శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఏటా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ నీలోఫర్ బేగం, వైద్యులు జీవన్, భరత్, సులోచన, నిస్సార్ అహ్మద్, స్టాఫ్ నర్సులు ,ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలి

### పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి..

### విజయవాడ ఎం.పి. కేశినేని శివనాద్‌కు రైతు సంఘాల వినతి

సూర్యవాస్తవం, విజయవాడ:-

జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు కేంద్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం 2020-21 రైతు ఉద్యమం సందర్భంగా వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈరోజు ఉదయం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథు కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ మాజీ వ్యవసాయ శాఖా మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలో పలు రైతు సంఘాల రాష్ట్రస్థాయి నేతలు పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ 2020-21 రైతుల ఉద్యమం సందర్భంగా కేంద్రం నూతనంగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలను నిలుపుదల చేయాలని, రైతులు పండించిన పంటలకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల మీద 50శాతం అదనంగా కలిపి రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణ చట్టం 2022 రద్దు చేయాలని, వ్యవసాయ సంబంధిత ఉపకరణాలైనటువంటి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్ శక్తి, పెట్రోల్ ఉత్పత్తులు, ట్రాక్టర్లు సంబంధిత వాహనాలపై జి.ఎస్.టి. రద్దు చేయాలని, రైతు అనుకూలమైన భూసేకరణ చట్టం 2013 అమలు చేసేటప్పుడు ప్రతి సంవత్సరం పెరిగే భూమి ధరలను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని, రైతులు, వ్యవసాయ కార్మికులకు ఒకసారి రుణ విముక్తి కలిగించాలని, రైతుల ఉద్యమం పోరాటంలో చనిపోయిన 736 మంది రైతులకు జ్ఞాపకార్థం స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని, రైతు ఉద్యమ పోరాటంలో రైతులపై పెట్టిన కేసులన్నీ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించాలని, తదితర డిమాండ్లను నేటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవటం బాధాకరమని అన్నారు. దీనిపై విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ స్పందిస్తూ రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన ప్రధాన డిమాండ్లను పార్లమెంటు దృష్టికి, కేంద్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు సింహాద్రి ఝాన్సీ, ఎం.యలమందారావు, మరీదు ప్రసాదబాబు, పి.వి.ఆంజనేయులు, చల్లపల్లి విజయ, దడాల సుబ్బారావు, కోగంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధ్యక్షులు నిర్వహిస్తున్న క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అరవ శ్రీధర్

రైల్వే కోడూరు( సూర్య వాస్తవం)

రాష్ట్ర జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవకు సైనికుడని పనిచేస్తానని రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. గురువారం రైల్వేకోడూరు




పట్టణంలోని టోల్గేట్ వద్ద జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సభ్యత్వ నమోదులో 500 కడితే ఐదు లక్షల పైగా ప్రమాద బీమా లభిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అభ్యర్థులను నిలబెట్టి అన్నిచోట్ల గెలిపించడంలో పవన్ కళ్యాణ్ కృషి ఎనలేనిదని రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని అన్ని వర్గాల వారు కోరుకుంటున్నారని అందుకు నిదర్శనమే గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పు అమోఘమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కండ్లుగా ఏర్పాటు చేసి రాష్ట్రంలో సుపరిపాలనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తమ నాయకుడు అభివృద్ధి ని చేపట్టేందుకు పలు రకాల సంస్కరణలను వెలికి తీస్తున్నారని, ముఖ్యంగా ప్రాజెక్టుల విషయంలోనూ నియోజకవర్గ అభివృద్ధిలోను ఆయన ప్రజలకు అవసరమైన విధి విధానాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారని అన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పిందే చేస్తారని ఆయన ఉన్నత భావాలు కలిగిన రాజకీయాలు మాత్రమే చేపడతారని, ఉత్తిత్తి మాటలతో కాలయాపన చేయరని ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తారని అన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకండి ...

### - విఘాతం కల్గిస్తే చర్యలు చేపట్టండి

### - బేసిక్ పోలీసింగ్ మెరుగుపరచండి... బీట్లు రీఆర్గనైజ్ చేయండి

### -హెూదాలు మరిచి అందరూ సమిష్టిగా పని చేయండి

### - జిల్లాలో మెరూగైన పోలీసింగ్ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో ఎస్పీ దిశానిర్ధేశం

### ౧- జిల్లాలోని డీఎస్పీలు, అదనపు ఎస్పీలతో ఎస్పీ ప్రత్యేక సమావేశం

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :

శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా విఘాతం కల్గిస్తే చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ సూచించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిగా జిల్లాలోని డీఎస్పీలు, అదనపు ఎస్పీలతో డిపిఓలోని తన ఛేంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా... జిల్లాలోని తాజా పరిస్థితులను సమీక్షించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల్లో భరోసా కల్గించడంలో దోహదం చేసే బేసిక్ పోలీసింగ్ ను మెరుగు పరుచుకోవాలన్నారు. బీట్లు రీ ఆర్గనైజ్ చేయాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ప్రతీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తప్పకుండా తరుచూ గ్రామాల సందర్శన చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి సమస్యలను మొగ్గ దశలో తుంచేయాలన్నారు. సిబ్బంది, అధికారులు అనే తేడా లేకుండా హెూదాలు మరిచి అందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో మెరుగైన పోలీసింగ్ కు ఎలాంటి చర్యలు చేపట్టాలో ఎస్పీ దిశానిర్ధేశం చేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, డీఎస్పీలు టి.వి.వి ప్రతాప్, జనార్ధన్ నాయుడు, బి.శ్రీనివాసులు, శివ భాస్కర్ రెడ్డి, బి.వి.శివారెడ్డి, మునిరాజ ( ఏ.ఆర్), ఎస్బీ సి.ఐ ఇందిర పాల్గొన్నారు.



# అనంత ఎస్పీగా మురళీకృష్ణ

-అనకాపల్లి నుంచి అనంతపురానికి బదిలీ
-గంజాయి నియంత్రణపై గట్టి చర్యలు
-మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తం
-మీడియా కలిసి సుహృద్భావ వాతావరణంలో పనిచేస్తా

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా కె.వి.మురళీకృష్ణ ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి ఎస్పీగా 15 నెలలు పనిచేశాననీ అక్కడ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు



చేపట్టామన్నారు. సాధారణ బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లా ఎస్పీగా నియమించారనీ తెలిపారు. ప్రతిష్టాత్మకమైన అనంతపురం జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ జిల్లా ఎస్పీగా నాకు అవకాశమిచ్చిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటైన బేసిక్ పోలీసింగ్ లో భాగమైన అంశాలపై దృష్టిపెడతామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పట్ల ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు మరింత సేవలు అందేలా కార్యాచరణ రూపొందిస్తామని గంజాయి నియంత్రణపై చట్టపరమైన గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి అక్రమ రవాణాదారులు, విక్రేతలు, వినియోగదారులను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకొని శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. నిష్పక్షపాతంగా, చట్టపరంగా వ్యవహరిస్తాం. ఎవరైనా విఘాతం కల్గిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తామని క్షేత్రస్థాయిలో మహిళా సమస్యలను గుర్తించి తగు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వాళ్లకు... వాళ్ల యెడల నేరాలకు పాల్పడిన వాళ్లను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందనీ తెలియజేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కళాశాలల యజమానులు, పరిశ్రమల యజమానుల సహకారం తీసుకుంటమని జిల్లాలో పని చేస్తున్న హోంగార్డుల నుండీ పోలీసు సిబ్బంది, అధికారులు మరియు వారి కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసులకు అవసరమైన సంక్షేమ చర్యలను తీసుకొని ప్రజలతో మమేకమై మెరుగైన సేవలు అందిస్తూ పోలీసుశాఖ పట్ల విశ్వాసాన్ని, ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తాం. పోలీసులు, మీడియా కలిసి సుహృద్భావ వాతావరణంలో ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తామన్నారు

## యథా విధిగా రైల్వే స్టాప్స్..

ఎమ్మెల్యే యరపతినేని చొరవ..
పల్నాడులో హర్షాతిరేకాలు...

సూర్య వాస్తవం, గుంటూరు ప్రతినిధి:
నారాయణద్రి, విశాఖ, చెన్నై ఎక్స్ ప్రెస్స్ లను ఈనెల జులై 19వ తేదీ నుండి పల్నాడు జిల్లా, గురజాల నియోజవర్గం లోని నడికుడి, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో స్టాపింగ్ ను ఎత్తి వేస్తున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ప్రకటించడం జరిగింది. దీనిపై బుధవారం గురజాల శాసనసభ్యులు యరపతి శ్రీనివాసరావు స్పందించి, రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడటం జరిగింది. గురజాల నియోజకవర్గ ప్రజల అవసరాల దృష్ట్యా, ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని చెప్పి నడికుడి, పిడుగురాళ్ల స్టేషన్లో ఈ మూడు ట్రైన్లకు స్టాపింగ్ ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది. రైల్వే అధికారులు కూడా సానుకూలంగా స్పందించి, ఈనెల జులై 21 నుండి యధావిధిగా పల్నాడు జిల్లా, గురజాల నియోజవర్గం లోని నడికుడి, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో నారాయణద్రి, విశాఖ, చెన్నై ఎక్స్ ప్రెస్స్ లకు స్టాపింగ్ (నిలిచేందుకు) ఇస్తున్నారని శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి ని కలిసిన జిల్లా నూతన ఎస్పీ కెవి.మురళీకృష్ణ..

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం):
అనంతపురం కలెక్టర్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో గురువారం నాడు



మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ని జిల్లా నూతన ఎస్పీ (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) కెవి.మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## అనంతపురం రేంజ్ డి.ఐ.జి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :
అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి ని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ అనంతపురం రేంజ్ కార్యాలయంకు వెళ్లి డి.ఐ.జి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## కదిరి కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

కదిరి ,సూర్య వాస్తవం
కదిరి న్యాయవాదుల చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 3 వ రోజుకు చేరుకున్నాయి. గత నెల 28న న్యాయవాది పై జరిగిన దాడిని ఖండిస్తూ, న్యాయవాదుల పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్



చేయాలని కదిరి న్యాయవాదుల సంఘము పోలీస్ వారిని డిమాండ్ చేశారు. న్యాయ వాదులకు ఈ పరిస్థితి వస్తే సామాన్యుని పరిస్థితి ప్రశ్నర్థకంగా ఉందన్నారు. నేరప్రవృతి కలిగిన వ్యక్తులను వదిలేస్తే సమాజంలో లా%డ%ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉందని , పోలీసులు వెంటనే న్యాయవాదిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారు వివిధ కేసుల్లో కూడా దోషులుగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేశారు . కాగా న్యాయవాదుల దీక్షకు వివిధ సంఘాల మద్దతు మద్దతు తెలిపారు.

## నిర్లక్ష్యంతో ప్రాణాలు పోగొట్టుకోకండి.....

## పత్తికొండ జడ్జ్ ఎం.ఎస్ భారతి

-హెల్మెట్ వాడుకపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
పత్తికొండలో గురువారం నాడు హెల్మెట్ వినియోగం పై పత్తికొండ జడ్జ్ ఎమ్మెస్ భారతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించిన యెడల ప్రమాదం సమయంలో ప్రాణాపాయం నుండి రక్షింపబడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సూరజ్ ,మధుబాబు ,అశోక్, సీనియర్ న్యాయవాది ఎల్లారెడ్డి ,కృష్ణయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగస్వామి ,లాయర్లు మహేష్, నరసింహులు, దామోదరచారి, ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## జగన్ పాలనలో సహజ వనరుల దోపిడి

కోట్ల భూముల కబ్జా.. కొండలను మింగిన మట్టి మాఫియా
కదిరి ఎమ్మెల్యే కందికుంట

కదిరి, సూర్య వాస్తవం :
రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వంలో సహజ వనరులను దోపిడీ చేశారని వేల కోట్ల రూపాయల భూములను కబ్జా చేశారని, కదిరి ప్రాంతంలో జరిగిన భూకబ్జాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని, కొండలను మింగివేసిన



మట్టి మాఫియా ఆగడాలను అడ్డుకుంటామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు. గురువారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలో భూ కబ్జాల పై సిట్టింగ్ జడ్జి తో విచారణ చేయమని సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు .ప్రభుత్వ భూములను ఆక్రమించి వేల కోట్లు దోపిడికి పాల్పడ్డారన్నారు. కదిరి నియోజకవర్గం లోభూ కబ్జాదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.రాష్ట్రంలో 1.75 లక్షల భూములను ఆక్రమించి, 36 వేల కోట్ల దోచుకున్నారని ఎమ్మెల్యే కందికుంట విమర్శించారు.ఇంటి పట్టాల పేరుతో పదివేల కోట్లు లూటీ చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానేల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంతో వైసీపీలో గుబులు మొదలైందన్నారు.జగనన్న కాలనీలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకులు చేసిన భూ కబ్జాలను వెలికి తీస్తామని కందికుంట హెచ్చరించారు.ముఖ్యంగా నియోజవర్గంలో భూకబ్జాలకు హద్దులు లేకుండా పోయిందని,ఐదేళ్లపాటు విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారని, మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తే సహించం అని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో మైనింగ్ ద్వారా అడ్డంగా దోచుకున్న వారిని, తాగి బజారులో మాట్లాడిన వారిని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతి సంపాదించిన నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తన పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడితే తమ పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని, తన పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కందికుంట విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన అక్రమ లేఔట్లను తొలగించామని,ప్రజలు కూడా లేఔట్ లో కొన్న స్థలాలను మున్సిపాలిటీకి డబ్బులు చెల్లించి క్రమబద్ధరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తమకు అన్ని కులాలు మతాలు సమానమని, కులం పేరుతో మతం పేరుతో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కందికుంట హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అహ్మద్ అలీ టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తెలుగు యువత కదిరి అసెంబ్లీ అధ్యక్షులు కొమ్మినేని గంగయ్య నాయుడు టిడిపి 35 వ వార్డు ఇంచార్జ్ కొయ్య రాజేంద్రనాయుడు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు

రేపు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం....

విశాఖపట్నం: అల్పపీడనం ప్రభావంతో కోస్తాంధ్రలో రాబోయే మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా తెలిపారు. ఈ నెల 19న మరో అల్పపీడనం ఏర్పడుతుందన్నారు. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు.



గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు 1070, 112, 18004250101 లను సంప్రదించాలని సూచించారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, శ్రీసత్యసాయి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 44.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## పుంగనూరులో టెన్షన్.. టెన్షన్.

-వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ
-గో బ్యాక్ మిథున్ రెడ్డి అంటూ నినాదాలు
-రెండు వర్గాల మధ్య మాటా మాటా పెరిగి రాళ్ళ దాడి
- మిథున్ రెడ్డి వాహనం ధ్వంసం

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):
చిత్తూరు జిల్లా పుంగనూరులో టెన్షన్ వాతావరణం నెలకొంది. వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్ళ దాడి చేసుకున్నారు.వైసీపీ మిథున్ రెడ్డి పుంగనూరు వెళ్లిన నేపథ్యంలో



ఉద్రిక్తత ఏర్పడింది. గురువారం ఉదయం మిథున్ రెడ్డి ఆ పార్టీ మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి వెళ్లారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు రెడ్డప్ప ఇంటిని చుట్టుముట్టారు. ఇదే సమయంలో వైసీపీ కార్యకర్తలు కూడా అక్కడికి చేరుకున్నారు. రెండు వర్గాల మధ్య మాటా మాటా పెరిగి రాళ్ళ దాడికి దారితీసింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు.వైసీపీ హయాంలో ఎంపీ మిథున్ రెడ్డి వేధింపులకు గురి చేశారంటూ ఆయన్ని పుంగనూరుకి రావడానికి వీల్లేదంటూ టీడీపీ కార్యకర్తలు భీష్మించుకుని కూర్చున్నారు. కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కూడా పుంగనూరుకి రాకుండా టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అయితే గురువారం నాడు మిథున్ రెడ్డి.. రెడ్డప్ప ఇంటికి వచ్చారు. ఆయన్ని పరామర్శించి బయటకి వస్తున్న సమయంలో టీడీపీ



కార్యకర్తచిత్తూరు జిల్లా పుంగనూరులో టెన్షన్ వాతావరణం నెలకొంది. వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.లు అక్కడికి చేరుకున్నారు. గో బ్యాక్ మిథున్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. వైసీపీ కార్యకర్తలు కూడా అక్కడికి చేరుకోవడంతో ఒకరిపై ఒకరు మాటలదాడి చేసుకున్నారు. ఇది కాస్తా రాళ్ళ దాడి వరకు వెళ్ళింది. ఘటనలో కొంతమంది గాయాలవగా వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసులకువచ్చారు.

## నూతన ఎస్పీకి ఘన స్వాగతం ...

-మర్యాద పూర్వకంగా కలిసిన పోలీసు అధికారులు

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :
అనంతపురం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ని జిల్లాలోని పలువురు పోలీసు




అధికారులు గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణలు నూతన ఎస్పీకు పుష్పగుచ్ఛం అందజేసి జిల్లా పోలీసు కార్యాలయం వద్ద స్వాగతించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం డీఎస్పీలు టి.వి.వి ప్రతాప్, బి.శ్రీనివాసులు, శివభాస్కర్ రెడ్డి, జనార్ధన్ నాయుడు, బి.వి.శివారెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్ మరియు సి.ఐ లు ఇందిర, షేక్ జాకీర్, రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డి, ఇస్మాయిల్, వెంకటేష్ నాయక్, రామకృష్ణారెడ్డి, దేవానంద్, నరేంద్రరెడ్డి, మునిస్వామి, సంజీవులు, వెంకట్రామిరెడ్డి, శ్రీధర్, హరినాథ్, నాగరాజు, ఆర్ ఐ లు రాముడు, మధు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, వెంకటేశ్వర్లు, స్వామి నాయక్ , లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, సూపరింటెండెంట్లు, గోపికృష్ణ, ప్రసాద్, సావిత్రమ్మ, శివ, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు

## ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

- : జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

అనంతపురం (సూర్య వాస్తవం):
అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలోని రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో రక్తదాన శిబిరంను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రతి 3 నెలలకు ఒకసారి లేదా సంవత్సరంలో ఒకసారైనా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో భాగం కావాలని ఆకాంక్షించారు. తరచుగా రక్తదాన శిబిరములు నిర్వహించటమే కాక అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న రైపర్ మేనేజ్మెంట్, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రక్తదానం చేశారు. జెసి నిస్వార్థ చర్య ఇన్స్టిట్యూట్ అధ్యాపకులు, విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపింది. అలాగే విద్యార్థులు, సమీప గ్రామాల ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు.- ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పద్మనాభ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.ఉమామహేశ్వర్ రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.వినోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.నాగశుభ, డా.యు.వీరేంద్ర, మరియు మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ త్రివేణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్ కె.భారతి, సెక్రటరీ మోహన్ కృష్ణ మరియు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత బిసతి భరత్, మారుతి, కిరణ్ సాయి తదితర యువ సామాజిక వేత్తలను అభినందించారు.



## రాజీనామా ఛాలెంజ్ కట్టుబడి ఉన్న హరీష్ రావు

హైదరాబాద్,జూలై18:
ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తానని ఛాలెంజ్ విసిరారని, ఆ సంగతేంటో ముందు చెప్పాలని సోషల్ మీడియాలో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది. రైతు రుణమాఫీని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటోందని, హరీష్ రావు రాజీనామా చేసి తన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఈ ప్రశ్నలకు హరీష్ తాజాగా సమాధానమిచ్చారు. తానిప్పటికీ రాజీనామా ఛాలెంజ్ కి కట్టుబడి ఉన్నానని, అయితే తాను చెప్పినట్టుగా కాంగ్రెస్ అన్ని హామీలు అమలు చేయాలన్నారు.
ఎన్నికల వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు హరీష్ రావు. రైతు రుణమాఫీ సహా, అధికారంలోకి వస్తే 100 రోజుల్లోగా అమలు చేస్తామన్న హామీలన్నిటినీ నెరవేరిస్తే తాను తప్పకుండా రాజీనామా చేస్తానన్నారు హరీష్ రావు. ఆగస్ట్-15లోపు రుణమాఫీ పూర్తి చేయాలని, దానితోపాటు ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తనకు పదవి ముఖ్యం కాదని, తన పదవి పోయినా ప్రజలకు న్యాయం జరిగితే అదే సంతోషమని అన్నారు హరీష్ రావు.తన ఛాలెంజ్ స్వీకరించి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేస్తే చాలన్నారు. కేవలం రైతు రుణమాఫీపైనే తాను మాట్లాడలేదని, హామీలన్నీ అమలు చేస్తేనే రాజీనామా అని చెప్పానని గుర్తు చేశారు.

## పాము కాటుకు చిన్నారి మృతి

సిద్దవటం (సూర్యవాస్తవం)
సిద్దవటం మండలంలోని మాచుపల్లి గ్రామానికి చెందిన కందుల భాను శ్రీ (7) పాము కాటుకు మృతి చెందినట్లు చిన్నారి తల్లి లక్ష్మీదేవి తెలిపారు.



ఆమె మాట్లాడుతూ తన కుమార్తె భాను శ్రీ చెల్లితో కలిసి బుధవారం సాయంత్రం ఇంటి పక్కన ఆడుకుంటున్నారన్నారు. ఇటుకపెల్లను కదిలించడంతో కింద ఉన్న పాము కాటు వేసిందన్నారు. అమ్మతో చెబితే కొడుతుందని చెప్పవద్దని చెల్లికి చెప్పి తలనొప్పి ఉందంటూ కింద పడిపోయిందన్నారు. తన అక్క కింద పడిపోయిందని తనకు వచ్చి చెప్పిందన్నారు. వెంటనే తన కుమార్తెను కడప ప్రైమ్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించామన్నారు. ఈ మేరకు చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. తన భర్త శ్రీనివాసులు రెడ్డి జీవనోపాధి నిమిత్తం కువైట్ లో ఉన్నాడని ఆమె వివరించారు.

## మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

– ముగిసిన పీర్ల పండుగ ఉత్సవాలు

దువ్వూరు, సూర్య వాస్తవం : మతసామరస్యానికి ప్రత్యేక పీర్ల పండుగ అని ముస్లిం పెద్దలు తెలిపారు. మండలంలోని గుడిపాడు గ్రామంలో బాదుల్లా



పీరు, లాల్ పీరులను,అలాగే పెద్దసింగనపల్లె గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా గురువారం వైభవంగా పేర్లను ఊరేగించారు. వారం రోజుల నుంచి పీర్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ చావిడి వద్ద ఉంచారు. భక్తులు పీర్లకు ప్రత్యేక పూజలు చేసి తప్పెట్లు, మేళా తాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగించారు. గుడిపాడు,పెద్దసింగనపల్లె గ్రామ ప్రజలే కాకుండా, చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కులమతాలకు అతీతంగా వచ్చారు. ప్రజలు రంగులు చల్లుకుంటూ పండగను ఘనంగా నిర్వహించారు.

పీర్ల పండగ ముస్లింలు హిందువులు కలసి అంత సంతోషంగా జరుపుకున్నారు. ముస్లింలు,హిందువులు, కలిసి పీర్ల పండుగను ఘనంగా జరుపుకుంటారని అన్నారు.నాయకులు, ముస్లిం మత పెద్దలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో త్రాగునీటికి మోటారు ఏర్పాటు

మైదుకూరు సూర్య వాస్తవం



మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారిమఠం మండలంలో మల్లేపల్లి పంచాయతీ లింగాలదిన్నె పల్లి లక్ష్మీనరసింహ కాలనీ లో గతంలో త్రాగునీటి మోటారు పాతది కావడంతో మధ్య మధ్యలో రిపేరు వస్తు గ్రామంలోని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందికి గురవుతున్నారని స్థానిక మల్లేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ చిలమల లక్ష్మీదేవికి మరియు టిడిపి నేత చిలమల నారాయణ దృష్టికి గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్యను తీసుకొని వెళ్లడంతో వెంటనే సర్పంచ్ చిలమల లక్ష్మీదేవి టిడిపి నేత చిలమల నారాయణ వెంటనే త్రాగునీటి సమస్యపై మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లగా స్పందించిన శాసనసభ్యులు వెంటనే పాత మోటారు స్థానంలో కొత్త మోటారు ఏర్పాటు చేయాలని సర్పంచ్ చిలమల లక్ష్మీదేవికి చెప్పడంతో గురువారము పాత మోటార్ ను తొలగించి కొత్త మోటార్ ను ఏర్పాటు చేసినట్లు మల్లెపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చిలమల లక్ష్మీదేవి టిడిపి నేత చిలమల నారాయణ పాత్రికేయులకు తెలియజేశారు గ్రామంలో త్రాగునీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావడంతో మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాలకు వసతులు కల్పించండి

ఖాజీపేట సూర్య వాస్తవం
మండల కేంద్రమైన ఖాజీపేట లోని కే.సుంకేసుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వసతులు కల్పించాలని కే.సుంకేసుల గ్రామ ప్రజలు వాపోతున్నారు పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు పెరగాయని చిన్నారులకు చదువుతో పాటు ఆటలు కూడా అవసరమని ఆడుకునేందుకు ఆట ప్రాంగణం లేక గడ్డి మరియు ఆపిచ్చి మొక్కల్లోనే ఆడుకుంటున్నారు పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విషపురుగులు కీటకాలు సంచరిస్తున్నాయని కంపచెట్లు ఉండటంతో స్థానికులు మలమూత్రాల విసర్జించడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు



# కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్

మైదుకూరు సూర్య వాస్తవం
మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని చాపాడు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు రాజేష్ కుమార్, ఓబులేసు గార్లు, చాపాడు మండల అభివృద్ధి అధికారి రంతుల్లయ్య తెలియజేశారు. నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో





అల్లాడుపల్లె సచివాలయం లో అల్లాడుపల్లెలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం జూలై 18 వ తేదీ నుండి ఆగష్టు నెల రెండవ తేదీ వరకు జరుగుతుందని డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు.గ్రామంలో కుష్టు వ్యాధికి సంబందించి వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సచివాలయం సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించి, ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు.
ఈ సందర్బంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఏయన్ యం లు, యం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి పోయి కుష్టు వ్యాధిపై సర్వ చేస్తున్నారని,చాపాడు మండలాన్ని కుష్టు వ్యాధి రహిత మండలంగా ఉండేందుకు అందరు కలిసి కృషి చేయాలనీ పేర్కొన్నారు.ఎవరికైనా స్వర్శ లేని మచ్చలు, రాగి వర్ణం లో ఉండే పొడలు, మచ్చలు,పాలిపోయిన, దురద లేని మచ్చలు,మొద్దుబారిన మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలి.కుష్టు వ్యాధిగ్రస్తుల్ని సకాలంలో గుర్తించి వారికి సరైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు.గ్రామంలో స్టాప్ డయేరియా కు సంబందించిన కార్యక్రమంను వివరిస్తూ నీటిని కాచి చల్లార్చి తాగాలని, తాజాగా ఉండే ఆహారం తినాలని డాక్టర్ ఓబులేసు ప్రజలకు తెలిపారు. ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్సలు తీసుకోవాలన్నారు.గ్రామంలో అంటు వ్యాధులు ప్రభాలకుండా అవగాహన కోసం దండోరా కూడ వేయించామని పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు.
ఈ కార్యక్రమం లో మండల ఆరోగ్యవిస్తరణ అధికారి యం. రాఘవయ్య, యంఈఓ వంశీ కృష్ణ, ఈఓ పి ఆర్ డి రాధకృష్ణ వేణి, రూరల్ వాటర్ శాఖ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, హెల్త్ సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, సరస్వతీ,యంఎల్ హెచ్ పిలు, యే యన్ యం లు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ముందు గ్లాస్ పై ఉండాలి.. లేకుంటే బాదుడే...

జాతీయ రహదారి వినియోగదారులను వాహనం యొక్క విండ్‌స్క్రీన్‌పై ఉద్దేశపూర్వకంగా ఫాస్ట్‌ట్యాగ్‌ని బిగించకుండా నిరోధించడానికి, లోపల నుండి ముందు విండ్‌షీల్డ్‌పై అతికించని ఫాస్ట్‌ట్యాగ్‌తో టోల్ లేన్‌లోకి ప్రవేశించే వినియోగదారుల నుండి రెట్టింపు యూజర్ ఫీజు వసూలు చేయడానికి %చీనాూ×% మార్గదర్శకాలను జారీ చేసింది. విండ్‌స్క్రీన్‌పై ఫాస్ట్‌ట్యాగ్‌ని ఉద్దేశపూర్వకంగా అతికించకపోవడం వల్ల తోటి జాతీయ రహదారి వినియోగదారులకు అసౌకర్యం కలిగించే టోల్ ప్లాజాల వద్ద అనవసరమైన జాప్యాలు జరుగుతాయి. ముందు విండ్‌షీల్డ్‌పై ఫాస్ట్‌ట్యాగ్‌ని అతికించని పక్షంలో వినియోగదారు రుసుము రెట్టింపు వసూలు చేయడానికి అన్ని వినియోగదారు రుసుము సేకరణ ఏజెన్సీలు మరియు రాయితీదారులకు వివరణాత్మక ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు (%యూూ%) జారీ చేయబడ్డాయి. ముందు విండ్‌షీల్డ్‌పై నిర్ణీత ఫాస్ట్‌ట్యాగ్ లేకుండా టోల్ లేన్‌లోకి ప్రవేశించనందుకు సంబంధించిన జరిమానాల గురించి హైవే వినియోగదారులకు తెలియజేస్తూ, అన్ని యూజర్ ఫీజు ప్లాజాల వద్ద కూడా సమాచారం ప్రముఖంగా ప్రదర్శించబడుతుంది. అదనంగా, ఫీజు ప్లాజా వద్ద వెహికల్ రిజిస్ట్రేషన్ నంబర్ (%ఎ=చీ%)తో కూడిన %జజుఎ% ఫుటేజీని అతికించని ఫాస్ట్‌ట్యాగ్ కేసులను రికార్డ్ చేయాలి. ఇది వసూలు చేయబడిన రుసుము మరియు టోల్ లేన్‌లో వాహనం యొక్క ఉనికికి సంబంధించి సరైన రికార్డును నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇప్పటికే ఏర్పాటు చేసిన నిబంధనలకు అనుగుణంగా, లోపల నుండి కేటాయించిన వాహనం యొక్క ముందు విండ్‌షీల్డ్‌పై ఫాస్ట్‌ట్యాగ్‌ని అతికించడానికి




ప్రామాణిక విధానపరమైన మార్గదర్శకాలను అమలు చేయాలని %చీనాూ×% లక్ష్యంగా పెట్టుకుంది. ప్రామాణిక ప్రక్రియ ప్రకారం కేటాయించిన వాహనంపై అతికించని ఏదైనా ఫాస్ట్‌ట్యాగ్‌కు వినియోగదారు రుసుము ప్లాజాలో ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ (%జుుజ%) లావాదేవీని నిర్వహించడానికి అర్హత లేదు మరియు రెట్టింపు టోల్ రుసుమును చెల్లించాల్సి ఉంటుంది అలాగే బ్లాక్‌లిస్ట్ చేయబడుతుంది. వివిధ పాయింట్-ఆఫ్-సేల్ నుండి జారీ చేసే సమయంలో ముందు విండ్‌షీల్డ్‌పై కేటాయించిన వాహనానికి ఫాస్ట్‌ట్యాగ్‌ని స్థిరపరచాలని కూడా జారీచేసే బ్యాంకులకు సూచించబడింది. %చీనాూ×% నేషనల్ హైవే రుసుము (రేట్లు మరియు వసూళ్ల నిర్ణయం) రూల్స్, 2008 ప్రకారం జాతీయ రహదారులపై వినియోగదారు రుసుమును సేకరిస్తుంది. ప్రస్తుతం, జాతీయ రహదారులపై దాదాపు 1,000 టోల్ ప్లాజాల వద్ద సుమారు 45,000 కి.మీ జాతీయ రహదారులు మరియు ఎక్స్‌ప్రెస్‌వేలకు వినియోగదారు రుసుము వసూలు చేయబడుతుంది. దేశం. దాదాపు 98 శాతం వ్యాప్తి రేటు మరియు 8 కోట్ల మంది వినియోగదారులతో, ఫాస్ట్‌ట్యాగ్ దేశంలో ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్‌లో విప్లవాత్మక మార్పులు చేసింది. ఫాస్ట్‌ట్యాగ్‌ని అతికించకపోవడం నుండి రెట్టింపు వినియోగదారు రుసుమును వసూలు చేసే ఈ చొరవ టోల్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా చేయడానికి మరియు జాతీయ రహదారి వినియోగదారులకు అతుకులు %ఆ% సౌకర్యవంతమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి సహాయపడుతుంది.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్
100యూనిట్లకు రూ.1099.62 లక్షల మేర రాయితీలు మంజూరు

కడప సూర్య వాస్తవం ప్రతినిధి
కడప జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులకు మరింత



ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ డిఐఈపిసి సభ్యులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరచాలన్నారు. పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని.. ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఆ దిశగా.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడడంతో పాటు.. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు సహకరించాలన్నారు.
ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.
పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2020-23 ప్రకారం బడుగు వికాసం ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 3 యూనిట్లకు 10.57 లక్షలు రాయితీ ఇవ్వగా పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2023 -27 బడుగు వికాసం ఎస్సీ,ఎస్టీ క్యాటగిరీకి సంబంధించి 70 యూనిట్లకు గాను 1020.49 లక్షల రాయితీకి ఆమోదం తెలిపగా, జెనరల్ , ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు పవర్ కాస్ట్ రియంబర్స్మెంట్, ఇంట్రెస్ట్ సబ్సిడీ రియంబర్స్మెంట్ కి సంబంధించి 27 యూనిట్లకు గాను



68.56 లక్షలు కలిపి. మొత్తం 100 యూనిట్లకు గాను.. రూ.1099.62లక్షల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.
ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, ఐ పివోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్దన్, డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ ధర్మారావు, డిపిఓ ప్రభాకర్, డిటిఓ మీరా కుమార్ ప్రసాద్, డిక్కీ కోఆర్డినేటర్ శివ శంకర్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి

హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం..హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
మోటారు సైకిళ్లపై రాకపోకలు సాగించే సమయంలో వాహన చోదకులు బాధ్యతాయుతంగా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని లక్కిరెడ్డిపల్లి మండల కోర్టు న్యాయమూర్తి షేక్ ఫైజున్నిసా సూచించారు.ఏపీ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం




లక్కిరెడ్డిపల్లి కోర్టు ఆవరణ నుండి హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం, శిక్షార్హం, మోటార్ వాహనాల చట్టాలపై కోర్టు సిబ్బందికి మరియు ప్రజలకి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణ నుండి స్థానిక మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కోర్టు న్యాయమూర్తి ఫైజున్నీసా మాట్లాడుతూ అతివేగంతో వాహనాలు నడపద్దని అన్నారు.ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఆ కుటుంబం జీవన,ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.మరి ముఖ్యంగా పిల్లలకు మోటార్ సైకిల్ ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి,చెన్న కృష్ణయ్యలు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా రహదారులపై మరింత నెమ్మదిగా వెళ్లాలని వాహన చోదకులకు సూచించారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే అందరికీ సురక్షితమని తెలిపారు.కోర్టువీధులకు ద్విచక్ర వాహనాలపై వచ్చే ప్రతి ఉద్యోగి విధిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల సిఐ జీవన్ గంగనాద బాబు,ఎస్ ఐ విష్ణువర్ధన్, న్యాయవాదులు,కోర్టు సిబ్బంది,పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం డివిజన్ కు ప్రమాద హెచ్చరిక..

సూర్య వాస్తవం, జంగారెడ్డి గూడెం:-
జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జంగారెడ్డిగూడెం మండలంలోని చక్రదేవరపల్లి గ్రామంలో ఉన్న కరాటం కృష్ణమూర్తి జలాశయం నిండి వరద నీరు ఎగువకు తన్నుతుంది. ప్రమాదం వాటిల్లకుండా అధికార యంత్రాంగం, జలాశయం గేట్లు ఓపెన్ చేసి నీటిని క్రిందకి వదులుతున్నారు.. కాబట్టి కాలువ ప్రవహించే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కల్వర్టుల వద్ద రోడ్లపై నీరు ప్రవహించేటప్పుడు రోడ్లు దాటవద్దని అధికారులు హెచ్చరించారు.. కాలువలో పశువులను మేపడం కానీ, కాలువ వొడ్డున సంచరించడం కానీ, కాలువలో ఈతలు కొట్టడం కానీ చెయ్యరాదని కోరారు. జంగారెడ్డిగూడెం మండలంలో పంగిడిగూడెం గ్రామంలోని బైనేరు కాలువ, పట్టినపాలెం వాగు, మార్కండేయపురం వాగు, కామవరపుకోట మండలంలోని కళ్ళచెరువు వాగు, చింతలపూడి మండలంలోని కివ్వాపురం వాగు మరియు లింగపాలెం మండలంలోని ఆసన్నగూడెం కాలువ లో నీరు ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నందున ఈ ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జంగారెడ్డి గూడెం డీ.ఎస్పీ యు. రవిచంద్ర విజ్ఞప్తి చేసారు.. ప్రజలు వాగులు రోడ్లపై నీటి ప్రవాహం ఉన్న సమయం లో రోడ్లు దాటవద్దని కోరారు. కాగా చింతలపూడి మండలంలోని నాగిరెడ్డి గూడెం లో వున్నా తమ్మిలేరు ప్రాజెక్టు లోకి నీరు ఎక్కువగా వచ్చి చేరుతున్నందున ప్రాజెక్టు గేట్లు ఎత్తి



నీటిని కిందకు విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. నీటిని కిందకి విడుదల చేసిన సమయంలో కాలువలో నీరు ఒక్కసారిగా ఉధృతంగా ప్రవహిస్తుంది కాబట్టి కాలువ ప్రవహించే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాలువ దాటవద్ద ని ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. అదే విధంగా పాత మిద్దెలు, పాత గోడలు వంటివి వర్షానికి నానిపోయి కూలిపోయే అవకాశాలు ఉన్నందున ప్రజలు అటువంటి కట్టడాలకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. కరెంటు స్తంబాలు తడిచి కరెంటు షాక్ తగిలే అవకాశాలు వున్నందున కరెంటు స్తంబాల వద్దకు వెళ్ళకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల ని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులు, అధికారుల దృష్టికి తేవాలనిజంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవి చంద్ర కోరారు..

## గుంటూరు ఎస్పీ కార్యాలయానికి రఘురామ

గుంటూరు,జూలై18(సూర్యవాస్తవం): తనపై హత్యాయత్నం చేశారని సీఎం జగన్, సీఐడీ అధికారులపై ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు పోలీసులకు ఫిర్యాదు చేసిన క్రమంలో ..తాజాగా కేసుకు సంబంధించి వివరాలు, పురోగతి గురించి తెలుసుకునేందుకు ఆయన గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు సీఐడీ కార్యాలయంలో తనను చంపేందుకు కుట్ర పన్నారని, మీడియా వల్లే బతికిపోయానని తెలిపారు. 'నా ఫిర్యాదు మేరకు మాజీ సీఐడీ డీజీ సునీల్‌కుమార్, విజయ్ పాల్, మాజీ సీఎం జగన్, జీజీహెచ్ ప్రభావతిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు వివరాలు తెలుసుకోవడానికే ఎస్పీ కార్యాలయానికి వచ్చాను. నా దగ్గర ఉన్న సమాచారం అందించాను.

# ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్స్ ను ఏర్పాటు చేయాలి

**పిల్లలు తమ సొంత ఆహారాన్ని పెంచుకునే నైపుణ్యాన్ని నేర్చుకునే చర్యలు తీసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

కడప సూర్య వాస్తవం కలక్టరేట్
కడప ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్స్ ను ఏర్పాటు చేసి మధ్యాహ్నం భోజన పథకం లో తాజాగా పండించిన కూరగాయల వినియోగం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్లో స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్స్ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలాల్లో న్యూట్రీషన్ గార్డెన్స్ ను ఏర్పాటు చేయాలని అలాగే మధ్యాహ్నం భోజన పథకంలో పిల్లలకు పాఠశాలలలోని న్యూట్రిషన్ గార్డెన్స్ ద్వారా పండించిన కూరగాయలను, ఆకుకూరలను వినియోగించుకోవాలని అందుకు అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలలో న్యూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలని,ఎంత విస్తీర్ణంలో న్యూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాటు అవకాశం ఉందో అందుకు సంబంధించిన నివేదికలు వెంటనే పంపాలని అన్నారు. అలాగే ఇందుకు సంబంధించి అధికారులతో ఒక వర్క్ షాప్ ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. తాజాగా పండించిన కూరగాయల వినియోగం ద్వారా పోషకాహార లోపం మరియు సూక్ష్మ పోషకాల లోపాలను అధికమించడం జరుగుతుందన్నారు. కూరగాయల పోషక అంశాలు మరియు జంక్ ఫుడ్ యొక్క హానికరమైన ప్రభావాలకు సంబంధించి పిల్లలకు జ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. పాఠశాలల్లో విద్యా బోధనతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు తదితరాలు ఒక



సంవత్సర క్యాలెండర్ను తయారుచేసి తేదీ నెలల వారీగా సదురు కార్యక్రమాలను ఏర్పాటుచేసి పాఠశాల వాతావరణాన్ని పండుగ వాతావరణం గా ఉంచాలని అన్నారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే వాటి నిర్వహణ కూడా స్కూల్ కమిటీ, పేరెంట్స్ కమిటీలలో తెలియజేసి సంబంధికుల కు బాధ్యతలు అప్పగిం చే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలల్లో మంచి పండుగ వాతావరణ ఏర్పాటుచేసి పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, డిఆర్డిఏ పిడి ఆనంద నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్మట్టి గేట్లు ఎత్తివేత...

నారాయణపూర్: కృష్ణా నదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తివేశారు. దీంతో దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలోకి



వరద చేరుకుంటోంది. ఈరోజుతో నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్ కు నీటిని వదలనున్నారు.

## మానసవీణ - మనోత రంగాలు పుస్తకావిష్కరణ

కడప బ్యూరో సూర్యవాస్తవం

కడప నగరం సి.పి. బ్రౌన్ గ్రంథాలయంలో ప్రముక సీనియర్ న్యాయవాది జి. సాయి వంశీకృష్ణ సతీమణి జి.ఎల్. లావణ్య రంచించిన "మానసవీణ – మనోత రంగాలు" పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని ముఖ్య అతిథిగా పాల్గోన్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ తన జీవితంలో ఎదురయ్యే సన్నివేశాలు, సందర్భాలు తదితర విషయాలు ఇందులో విపులయంగా విశ్లేషించడం ఎంతో అభినందనీయ మన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని చదివి నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అవగతం చేసుకోవాలన్నారు. అనంతరం సభాధ్యక్షులుగా వ్యవహరించిన డాక్టర్ బాలిరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజానికి ఉపయోగపడే ఈ పుస్తకాన్ని లావణ్య రచించడం ఎంతో అభినంద నీయమన్నారు. ఈ పుస్తకం నేటి సమాజానికి ఎంతో దోహదపడుతుంద న్నారు. అనంతరం జి.ఎల్ లావణ్య దంపతులను వక్తలు ఘనంగా సన్మానించారు. పుస్తక పరిచయం చేసిన రాజంపేట మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, సరిగోవుల లక్ష్మీనారాయణ ఆత్మీయ అతిథులుగా ఎర్రము క్కపల్లె, సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం డైరెక్టర్ ఆచార్య తెప్పెట రామ ప్రసాద్ రెడ్డి, మానస సంస్థల అధినేత లయన్ కె. చిన్నప రెడ్డి, సభ సమన్వయకర్త వైవియూ పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, రచయిత జి.యల్. లావణ్య, మాజీ ఎపిపి రామచంద్రుడు, న్యాయవాది ఎస్. వెంకట కిశోర్ కుమార్, లెక్చరర్ గంగాధర్, మల్లికార్జున, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గోన్నారు. అనంతరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, వేంపల్లి బి. గంగాధర్ వందన సమర్పణ చేశారు.

## తాడేపల్లికి వై.ఎస్ జగన్

సూర్యవాస్తవం, అమరావతి ప్రతినిధి:

ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్బెంగళూరు పర్యటన ముగించుకుని గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు గురువారం సాయంత్రం చేరుకున్నారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో హింసాత్మక రాజకీయ ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన శుక్రవారం పలు ప్రాంతాల్లో పర్యటించి అక్కడి బాధితులకు పరమార్శించే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు తెలిపాయి.



## దళితులకు అన్యాయం జరగకూడదు

### కడప కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప బ్యూరో సూర్యవాస్తవం :

దళితులకు ఏ విషయంలోను అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.



# మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, జులై 18 : టౌన్ సూర్య వాస్తవం:

జిల్లాలోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మాజీ సైనికుల సంఘం సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ సైనికుల భూమి సమస్యకు సంబంధించి ఇప్పటి పరిస్థితికి అనుకూలంగా ఈ ఫైలింగ్ చేయాలన్నారు. అసోసియేషన్ లో అందరూ కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ లోని అక్రమాలు, గృహ స్థలాలు, మాజీ సైనికుల వ్యక్తిగత సమస్యలు, గన్ లైసెన్సు, రెన్యూవల్స్, భూమి ఎన్ఓసీలు, తదితర సమస్యలను జిల్లా కలెక్టర్ కు మాజీ సైనికులు తెలియజేశారు. అంతకుముందు శాలువా కప్పి జిల్లా కలెక్టర్ ని మాజీ సైనికుల సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సమావేశంలో మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు పి.విశ్వేశ్వరరావు, మాజీ సైనికులు ఎమ్మెస్ ప్రసాద్, ఆంజనేయులు, రమేష్ రెడ్డి, పెద్దారెడ్డి, నల్లపురెడ్డి, రాజు, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కదిరి రేణుక హాస్పిటల్ నందు అరుదైన శస్త్రచికిత్స

### 12 కిలోల కణతి తొలగింపు




కదిరి జులై 17 సూర్య వాస్తవం

రేణుక హాస్పిటల్ నందు బుధవారం అరుదైన శస్త్రచికిత్స జరిగింది. కదిరి నివాసి అయిన 43 సంవత్సరాల మహిళ గత నాలుగేళ్లగా పొర్పువాపుతో ఇబ్బంది పడుతోంది.నాలుగేళ్లుగా ఆమె తిరిగని హాస్పిటివ్స్ లేవు.చివరకు కదిరి %=.ా%రోడ్ గల రేణుక ఆసుపత్రి ఆమె పాలిట దైవంగా మారింది.ఇతరుల సలహా మేరకు కదిరి రేణుక ఆసుపత్రి నందు అడ్మిట్ అయింది.వైద్యులు పరీక్షించి అవసరమైన పరీక్షలు చేసి ఎమర్జెన్సీగా ఆపరేషన్ చేయాలని తెలిపారు.ఎట్టకేలకు ఆమె వారి బంధువుల సహాయంతో ఆస్పత్రి నందు ఆపరేషన్ చేయించుకోవడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో రేణుక హాస్పిటల్ బృందం రేణుకా రెడ్డి,డాక్టర్ అనూష వారి నమ్మకంతో అడ్మిట్ అయి ఆపరేషన్ చేయించుకున్నారు.ఇది మహిళ అండానికి సంబందించిన గడ్డగా డాక్టర్లు గుర్తించారు.పేషెంట్ నుండి 5 లీటర్లు ఏ ఎస్ పి పి , ఏ ఎస్ సి , పి.ఐ.ఎస్ (ఫ్లూడ్),12కిలోల గడ్డని తొలగించారు.ప్రస్తుతం పేషెంటే ఆరోగ్యం బాగుందని డాక్టర్లు డాక్టర్ అనూష,డాక్టర్ విజయ్,డాక్టర్ మాల,డాక్టర్ రేణుకారెడ్డిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఆపరేషన్లు ఎన్నోచేసి ప్రజలకు చేవ చేయాలని ఆసిస్తున్నామన్నారు.కదిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అధునాతన సాంకేతికతతో వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు.కాగా కదిరి ఏరియాకు సంబంధించిన ప్రజలకు ఇటువంటి ఆపరేషన్ చేయడం ఇదే మొదటిసారని రేణుక హాస్పిటల్ చైర్మన్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు.

# మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడికకు రూ.50 కోట్ల నిధులు..

### సీజనల్ వ్యాధుల నియంత్రణ, త్రాగునీరు కలుషితానికి బ్రేక్
### నిరుపేదలకు అతి తక్కువకే ఆహారం .. ఆగస్టు 15 నుండి అన్నాక్యాంటీన్లు
### రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

సూర్యవాస్తవం, అమరావతి, జులై 18:

రాష్ట్రంలోని 106 మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడిక తీత పనులకు రూ.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. వచ్చే పది రోజుల్లో అన్ని డ్రైన్లలో శతశాతం పూడికతీత పనులు పూర్తి చేయాలని మున్సిఫల్ కమిషనర్లను ఆదేశించినట్లు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 106 మున్సిపాల్టీలు, 17 మున్సిఫల్ కార్పొరేషన్ల కమిషనర్లతో నేడు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ప్రస్తుత సీజన్ లో ఎటు వంటి వ్యాధులు ప్రభల కుండా ఉండేందుకై పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ మద్య కాలంలో పిడుగురాళ్ల మున్సిపాలిటీలోని లెనిన్ నగర్, మారుతీ నగర్ లలో డయేరియా కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయని, అందుకు ఆయా ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఆర్.ఓ.ప్లాంట్లు, బోరు బావుల్లో కలుషితమైన నీటిని త్రాగడమే కారణమనే విషయాన్ని గుర్తించి, వాటిని ఆపివేయడం వల్ల డయేరియా తగ్గిందన్నారు. ఆ మున్సిపాలిటీలో త్రాగునీరు సరఫరా చేసే ఏడు మోటారు బావుల భూగర్భ పైపుల్లో లీకేజీలు ఉండటం వల్ల వాటిని మరమ్మత్తులకై త్రాగు నీటి సరఫరాను తాత్కాలికంగా ఆపివేయడం వల్ల ఈ సమస్య ఉద్భవించిందని మంత్రి తెలిపారు. పైప్ లైన్ల మరమ్మత్తు పనులు, డ్రైన్ లలో పూడిక తొలగింపు పనులను యుద్ద ప్రాతిపదికన నిర్వహిస్తున్న నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.



**ఆగస్టు 15 న అన్నా క్యాంటీన్లు ప్రారంభం**

నిరుపేదలకు అతి తక్కువ రేట్లకే నాణ్యమైన ఆహారాన్ని ఆహ్లాదకర వాతావరణంలో అందించే అన్నా క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 203 అన్నా క్యాంటీన్లను ప్రారంభించినప్పటికీ 183 క్యాంటీన్లు మాత్రమే ఫంక్షనింగ్ లోకి వచ్చాయని, వాటి ద్వారా రోజుకి దాదాపు 2.25 లక్షల మంది భోంచేసేవారని తెలిపారు. మిగిలిన 20 క్యాంటీన్లలో 18 క్యాంటీన్ల భవనాలు పూర్తవ్వగా, 2 క్యాంటీన్ల భవనాలు ప్రాథమిక దశలోనే నిలిచిపోయాయన్నారు. అయితే గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను అన్నింటినీ మూసేసి వాటిలో కొన్నింటిని వార్డు సచివాలయాలుగా మరికొన్నింటిని స్టోరేజ్ రూములుగా వినియోగంచుకోవడం జరిగిందన్నారు. ఆయా భవనాలు అన్నింటినీ పూర్తి స్థాయిలో క్యాంటీన్లుగా తీర్చిదిద్దేందుకు, అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను వచ్చే నెల 10 వ తేదీ లోపు పూర్తి చేసేందుకు టెండర్లను కూడా ఖరారు చేయడం జరిగిందన్నారు. గతంలో అక్షయ పాత్ర సంస్థ ఎంతో చక్కగా నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసేదని, అదే తరహాలో, అదే రేట్లకు ఈ సారి కూడా ఆహారాన్ని సరఫరా చేసేందుకు టెండర్లను కూడా స్వీకరించడం జరిగిందని, వాటిని ఈ నెల 22 వ తేదీన ఓపెన్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**ఏ.ఐ.ఐ.బి. ప్రాజెక్టు రెండేళ్ల పాటు పొడిగింపు**

ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ప్రాజెక్టు గడువు జూన్ నెలాఖరుకు ముగిసిందని, మా ప్రభుత్వం విజ్ఞప్తిపై మరో మాసం పాటు ఆ ప్రాజెక్టు గడువును ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు పొడిగించిందన్నారు. అయితే ఆ గడువును మరో రెండేళ్ల పాటు పొడిగించాలని ప్రభుత్వం కోరినట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు త్రాగు నీరు అందించడంతో పాటు మురుగు నీటి పారుదల పైపులు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనికోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,350 కోట్లు కేటాయించామన్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించకుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో త్రాగునీటి సమస్య ఉండేది కాదన్నారు. అదే విధంగా లక్ష లోపు జనాభా ఉన్న నగర పంచాయితీల్లో మౌలిక వసతుల మెరుగుకు అమృత్-%×ఊ××% ప్రాజక్టులను తమ ప్రభుత్వ హయాంలో చేపట్టగా, గత ప్రభుత్వం ఆ ప్రాజక్టులను కూడా నీరుగార్చిందన్నారు. అమృత-%×% పథకం క్రింద చేపట్టిన పనులను అసంపూర్తి గా వదిలేయడం జరిగిందని మరియు అమృత్-%××% పథకం క్రింద ఎటు వంటి పనులను ప్రారంభించ కుండా వదిలేసిందన్నారు. ఆ పథకాలను పునరుద్దరించి రాష్ట్రంలో వాటిని తిరిగి అమలు చేసేందుకు అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రమాదాలను నివారించండి

కడప బ్యూరో సూర్యవాస్తవం

హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎఫ్ఎసి సెక్రటనీ కె.ప్రత్యూషకుమారి పేర్కొన్నారు. కడప నగరం ఐటిఐ సర్కిల్ నుండి బిల్టప్ సర్కిల్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, సెక్షన్ 129/194 డి మోటార్ వెహికల్
ఆక్సిడెంట్ చట్టము, సెక్షన్ 304 – ఏ ఐపీసీ, 196 ఆఫ్ బి ఎన్ ఎస్ యాక్ట్, 180, 181, 183, 184,185, రూల్ 167–ఏ ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు. హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరమని,మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలన్నారు. మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు., ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ వన్ కె వాక్ లో న్యాయవాదులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటరీలు, ప్యానల్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఎన్జీవోలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు బార్ ప్రెసిడెంట్ జి. గుర్రప్ప, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం తిమ్మయ్య, కోర్టు కానిస్టేబుల్ పుల్లయ్య, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు సురేష్ సహాయం, శ్రీనివాసులు శిరీష, ఈశ్వరయ్, దశరథ రామిరెడ్డి, కోర్టు సిబ్బంది, శ్రీహరి డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ను కలసిన మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బిర్రు చెన్నయ్య

ఖాజీపేట సూర్య వాస్తవం :

మాల మహానాడు కడప జిల్లా ఉపాధ్యక్షుడు బిర్రు.చెన్నయ్య బుధవారం రోజున కలెక్టర్ ఛాంబర్ లో కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛాన్ని అందించారు అనంతరం కడప జిల్లాలో నెలకొన్న ఎస్సీ ఎస్టీ సమస్యలను గురించి కలెక్టర్ కు నివేదికను ఇచ్చామన్నారు కడప జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సానుకూలంగా



స్పందించారని ఈ సందర్భంగా మాల మహానాడు కడప జిల్లా ఉపాధ్యక్షుడు బిర్రు.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థలం పరిశీలించిన జాయింట్ కలెక్టర్

సిద్దవటం సూర్యవాస్తవం:

సిద్దవటం మండలంలోని కనుములోపల్లె రెవెన్యూ గ్రామం జే.యం.జే కళాశాల ప్రక్కన పెట్రోల్ బంకు ఏర్పాటుకు కడప జాయింట్ కలెక్టర్ గణేష్ గురువారం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్రొత్త పెట్రోల్



బంకు ఏర్పాటు చేసేందుకు స్థలం తనిఖీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీఓ, సిద్దవటం తహసీల్దార్ మురాషావలి ఆర్ఐ అనురాధ, విఆర్ఓ నాని గ్రామ సర్వేయర్లు హాజరయ్యారు.

## కార్మికులకు మాంసాహార విందు భోజనం పెట్టించిన సర్పంచ్ రమణకుమారి శివయ్య దంపతులు

నార్పల సూర్య వాస్తవం: మండల పరిధిలోని గూగుడు గ్రామంలో జరుగుతున్న గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ పంచాయతీల నుండి బ్రహ్మోత్సవాల్లో గుగూడు గ్రామంలో పనులు చేయడానికి వచ్చిన కార్మికులకు గురువారం గూగుడు గ్రామ సర్పంచ్





రమణకుమారి శివయ్య మాంసాహార విందు భోజనం పెట్టించి కార్మికుల ఆకలి తీర్చారు. పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ రమణకుమారి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల కంటే ముందుగానే గూగూడు గ్రామానికి వచ్చి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులు అయితేనేమి వీధి దీపాల ఏర్పాట్లు భక్తులకు నీటి సౌకర్యం కల్పించడంలో అన్ని పనులలో రాత్రింబవళ్లు కష్టపడి పని చేసిన కార్మికులకు కుళ్లాయి స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎటువంటి మాంసాహారం ఎవరు భుజించారని కార్మికులకు కూడా శాఖాహార భోజనమే పెట్టడం జరిగిందన్నారు. బుధవారం కుల్లాయి స్వామి జలధి కార్యక్రమం ముగియడంతో గురువారం తమ శక్తి మేరకు కష్టపడి పనిచేసి బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులందరికీ నిస్వార్థంగా సేవలు అందించిన కార్మికులందరికీ మనస్ఫూర్తిగా మాంసాహార విందు భోజనం పెట్టినట్లు సర్పంచ్ రమణ కుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసులు వెంకటరెడ్డి చరణ్ పరశురాం కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కడప కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఐ.ఏ.ఎస్ ని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన.. కడప జిల్లా నూతన ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్

– కడప జిల్లా. ప్రతినిధి

# సెప్టెంబర్‌లో సైమా అవార్డుల ప్రదానం

### జైలతర్‌తో పోటీ పడుతున్న దసరా నాని

సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డు సైమా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సెప్టెంబరు 14, 15వ తేదీల్లో దుబాయ్ వేదికగా జరుగనుంది. ఇప్పటికే ఈ అవార్డుల కోసం పోటీ పగుతున్న చిత్రాలు, నటీనటులు, టెక్నీషియన్ల జాబితా తాజాగా వెల్లడైంది. అయితే ఇందులో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్' ఏకంగా 12 విభాగాల్లో, తెలుగులో నాని నటించిన దసరా 11 విభాగాల్లో, హాయ్ నాన్న 10 విభాగాల్లో, మలయాళంలో టోవినో థామస్ నటించిన 2018, కన్నడలో దర్శణ్ నటించిన కాటేరా 8 విభాగాల్లో సైమా అవార్డుల కోసం పోటీ పడుతుండడం విశేషం. తెలుగులో ఉత్తమ చిత్రం జాబితాలో దసరా, బలగం, బేబీ, భగవంత్ సింగ్ కేసరి, హాయ్ నాన్న , విరూపాక్ష చిత్రాలు ఉండగా. ఉత్తమ నటులు జాబితాలో చిరంజీవి, బాలకృష్ణ, నాని, ధనుష్, సాయి ధరమ్ తేజ్ పోటీ పడుతున్నారు. ఉత్తమ కథానాయికల జాబితాలో శ్రీలీల, సంయుక్త, పాయల్ రాజ్ పుత్, కీర్తి సురేశ్, శృతి హసన్, మృణాల్ ఠాకూర్ ఉన్నారు. ఉత్తమ దర్శకులుగా అనీల్ రావిపూడి, గోపీచంద్, సాయి రాజేశ్, బాబీ, కార్తీక్ దండు ఉన్నారు. ఉత్తమ సోర్టింగ్ యాక్టర్స్‌గా బ్రహ్మానందం, రవికృష్ణ, అంగద్ బేడీ, విరాజ్ అశ్విన్, ఫృధ్వీరాజ్ సుకుమారన్, దీక్షిత్ శెట్టి ఉన్నారు. తమిళంలో ఉత్తమ చిత్రం జాబితాలో నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన 'జైలర్', మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఉదయనిధి, వడివేలు నటించిన 'మామన్నన్', లోకేశ్ కనగరాజ్ లియో, మణిరత్నం పొన్నియిన్ సెల్వన్-2, వెట్రిమారన్ దర్శకత్వం వహించిన విడుదలై వంటి చిత్రాలున్నాయి. అదేవిధంగా తమిళంలో ఉత్తమ నటుల విభాగంలో రజనీకాంత్, విజయ్, విక్రమ్, శివకార్తికేయన్ (మావీరన్), ఉదయనిధి ఉన్నారు. ఉత్తమ నటి విభాగంలో త్రిష, నయనతార, ఐశ్వర్యా రాయ్, కీర్తి సురేష్, మీతా రఘునాథ్. ఐశ్వర్య రాజేష్ ఉన్నారు. ఉత్తమ దర్శకుల కేటగిరీలో నెల్సన్, లోకేష్ కనకరాజ్, మణిరత్నం, వెట్రిమారన్, అరుణ్ కుమార్, మారి సెల్వరాజ్ ఉన్నారు.



## ఫిల్మ్ సిటీలో శరవేగంగా తండేల్ చిత్రీకరణ



నాగచైతన్య, లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి రెండోసారి తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. వీరిద్దరూ జంటగా 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. చందు మొండేటి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ప్రధాన పాత్రధారులపై కీలకమైన టాకీ పార్టును తెరకెక్కిస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో నాగచైతన్య, సాయిపల్లవి డీగ్లామర్ పాత్రల్లో నటిస్తున్నారు. పాత్రలు వేషం, సంభాషణలు అత్యంత సహజంగా ఉంటాయని, భారీ హంగులతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. 'విరాటపర్వం', 'గార్గి' చిత్రాల్లో నటనకుగానూ ఉత్తమ నటిగా రెండు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాల్ని సొంతం చేసుకున్నారు సాయిపల్లవి. ఈ సందర్భంగా ఆమెని 'తండేల్' సినిమా సెట్లో ఆ చిత్రబృందం సత్కరించింది.

# మహేశ్‌బాబు పుట్టిన రోజు

### ఆగస్ట్ 9న మురారి రీ రిలీజ్‌కు న్నాహాలు



మహేష్ బాబు పుట్టినరోజైన ఆగస్టు 9న అభిమానులు తమ అభిమాన నటుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతూ ఉండటం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం మహేష్ బాబు అభిమానులు రాజమౌళితో సూపర్ స్టార్ చెయ్యబోయే సినిమా గురించి ఏదైనా సమాచారం ఆరోజు ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నారు. కానీ అటువంటిదేమీ ఉండకపోవచ్చు అని తెలుస్తోంది. ఎందుకంటే ఆ సినిమా ఇంకా ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ లోనే వున్నట్టుగా భోగట్టా, అందుకని ఆ సినిమా నుండి ఎటువంటి అప్డేట్ ఉండకపోవచ్చు అని అంటున్నారు. అయితే ఆగస్టు 9 న మహేష్ అభిమానులు ఇంకో విధంగా సంబరాలు చేసుకోవచ్చు. 'మురారి' సినిమాని ఆగస్టు 9న మళ్ళీ థియేటర్స్ విడుదల చేస్తున్నారు. మహేష్ బాబు కెరీర్ తొలినాళ్లలోనే దర్శకుడు కృష్ణ వంశి తో పనిచేసే అవకాశం దక్కింది. కృష్ణ వంశి, మహేష్ బాబు కాంబినేషన్ లో వచ్చిన 'మురారి' సినిమా మహేష్ బాబు కెరీర్ లో ఒక కీలకమైన సినిమాగా చూపొచ్చు. ఇందులో మహేష్ బాబు నటన అత్యుత్తమంగా ఉంటుంది. ఈ సినిమా అప్పట్లో విజయవంతమైన సినిమా. నందిగం రామలింగేశ్వర రావు నిర్మాత. మహేష్ బాబు కథానాయకుడిగా నటించడం మొదలు పెట్టిన తరువాత 'మురారి' అతనికి నాలుగో సినిమా. ఈ సినిమాలో పాటలు అన్నీ పెద్ద విజయం సాధించాయి. మణిశర్మ సంగీతం ఈ సినిమాకి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సినిమా కుటుంబ సమేతంగా చూసే సినిమా కూడాను. కృష్ణవంశి అత్యద్భుతంగా తెరకెకెక్కించిన సినిమాలలో 'మురారి' ఒకటి. ఇందులో సోనాలి బెంద్రే కథానాయికగా నటించింది. సత్యనారాయణ, ప్రసాద్ బాబు, శివాజీ రాజా, చిన్నా, అల్లరి రవి బాబు, గొల్లపూడి, రఘుబాబు లాంటి నటీనటులు చాలామంది వుంటారు. లక్ష్మి ఇందులో మహేష్ బాబు తల్లిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటించగా, సుకుమారి అనే మలయాళం నటి మహేష్ బాబు నాయనమ్మగా ఇంకో ముఖ్యపాత్రలో కనపడతారు. అందరూ ఎంతో సహజసిద్ధంగా నటించి మెప్పించిన ఈ 'మురారి' సినిమా ఆగస్టు 9న మహేష్ జన్మదిన సందర్భంగా మళ్ళీ థియేటర్స్ లో విడుదలవుతోంది. అభిమానులు ఈ సినిమాతో మహేష్ జన్మదిన వేడుకల్ని సంబరంగా జరుపుకోవచ్చు అని అనుకుంటున్నారు.

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. భారీ బడ్జెట్, పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా విడుదల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా విష్ణు పెట్టిన పోస్ట్‌తో రిలీజ్‌పై కారిటీ వచ్చింది. 'డిసెంబరు 2024' అని ఆయన ట్వీట్ చేశారు. కన్నప్ప హ్యాష్‌ట్యాగ్ జోడించారు. విడుదల తేదీని త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. 'పుష్ప 2' డిసెంబరు 6న రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' డిసెంబరు మూడు,నాలుగో వారంలో విడుదలయ్యే అవకాశాలున్నాయని సినీ వర్గాల సమాచారం. ఈ పాన్ ఇండియా చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ఈ సినిమాలో సందడి చేయనున్నారు.




## డిసెంబర్‌లో కన్నప్ప విడుదల

విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. అధిక భాగం షూటింగ్ న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మోహన్ బాబు ఓ సందర్భంలో అన్నారు. ఈ చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇటీవల సోషల్ మీడియాలోనూ విడుదలై, ప్రేక్షకులను అలరించింది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా హాలీవుడ్ లెవల్లో ఉన్న ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.ఒకవేళ ఇదే నిజమైతే మంచు విష్ణు భారీ సాహసం చేయబోతున్నాడు. ఎందుకంటే ఇప్పటికే డిసెంబర్‌ను బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ బుక్ చేసుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప ది రూల్ రాబోతుంది. డిసెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ సినిమాకు పోటిగా కన్నప్పను దించడం అనేది సాహసంతో కూడుకున్న పని అని ఇది కన్నప్పకు ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. కాగా కన్నప్ప విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





# పేస్‌ను రాబట్టడం చాలా కష్టం

**పీఎల్‌తో వెలుగులోకి వచ్చిన స్పీడ్ బౌలర్ ఉమ్రాన్ మాలిక్. నిలకడగా 1450 వేస్తూనే మెగా లీగ్‌లో అత్యధికంగా 157 కి.మీ. వేగాన్ని తాకాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ 156 కి.మీ. మార్క్‌కు చేరాడు. మూడేళ్ల కిందట ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన అతడికి 2022 సీజన్ బ్రేక్ ఇచ్చింది. 14 మ్యాచుల్లో 22 వికెట్లు తీసి సత్తా చాటాడు. అతడి పేస్ దెబ్బకు స్టార్ బ్యాటర్లు సైతం కంగుతిన్నారు. కానీ, ఆ తర్వాత లెంగ్త్‌ను కోల్పోవడంతో భారీగా పరుగులు సమర్పించుకున్న ఉమ్రాన్ జట్టులో స్థానాన్ని చేజార్చుకున్నాడు.**

భారత్ తరఫున ఎంపికైనప్పటికీ చోటును నిలబెట్టుకోలేదు. అతడి బౌలింగ్ ప్రదర్శన దారుణంగా పడిపోవడానికి కారణాలను భారత మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే విశ్లేషించాడు. "పేస్‌ను రాబట్టడం చాలా కష్టం. సహజసిద్ధంగా ఉమ్రాన్‌కు (అది అలవడింది. ఇలాంటి అరుదైన ప్రతిభకు సాన బెట్టాల్సిన అవసరం ఉంది. నిలకడగా 145 - 148 కి.మీ. వేగంతో బంతులేయడం చాలా కష్టం. కొందరు అంటున్నట్లు స్పీడ్ గన్ 160 కి.మీ. వరకు ఉంటుందంటే నమ్మను కానీ అతడికి బలం పేస్. చాలా వేగంగా పిచ్‌పై బంతిని సంధిస్తాడు. నిలకడగా అదే స్పీడ్‌తో బంతులేయడం అద్భుతం. కానీ, అతడు దానిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నాడనేది ముఖ్యం. టీ20ల్లో బంతిపై నియంత్రణ అత్యంత కీలకం. ఏమాత్రం లెంగ్త్ మిస్ అయినా బ్యాటర్లు విధించే శిక్షకు గురికావాల్సి ఉంటుంది. బౌలర్ ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయం. అప్పుడు కెప్టెన్ నమ్మకాన్ని కూడా కోల్పోవడం వల్ల జట్టులో సుస్థిరంగా స్థానం ఉండదు. ఇదే సమస్య ఉమ్రాన్ ఎదుర్కొంటున్నాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేయాలంటే.. అతడు ఎక్కువగా రంజీ మ్యాచులు ఆడాలి. అప్పుడే పట్టు సాధించే అవకాశం ఉంది. మేం అతడిని రంజీల్లో ఆడేందుకు ఎక్కువగా ప్రోత్సహించాం. క్లిష్ట పరిస్థితుల్లో బౌలింగ్ వేయడం వల్ల నైపుణ్యాలకు పదును పెట్టేందుకు ఆస్కారం ఉంటుంది. తప్పకుండా భవిష్యత్తులో మంచి ప్రదర్శన చేస్తాడనే నమ్మకం ఉంది" అని పరాస్ మాంబ్రే తెలిపారు.

# గంభీర్ పై బీసీసీఐకి రోహిత్, కోహ్లీ ఫిర్యాదు



టీమిండియా కొత్త కోచ్ గంభీర్ కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బిగ్ షాక్ ఇచ్చారని సమాచారం. కోచ్ గా బాధ్యతలు చేపట్టే ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి నుంచి గంభీర్ ఆదనపు అధికారాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతను జట్టు ఎంపికలో అధిక జోక్యం చేసుకుంటున్నట్లు అర్థమవుతుంది. ఇప్పటికే టీ20 ఫార్మాట్ లో రోహిత్ శర్మ వారసుడిగా సూర్య కుమార్ యాదవ్ ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాను ఆటగాడిగానే కొనసాగించాలని గంభీర్ నిర్ణయించినట్లు నేషనల్ మీడియా కోడై కూస్తోంది. శ్రీలంక పర్యటనలో టీమిండియా మూడు టీ20లతో పాటు మూడు వన్డేలు ఆడనుంది. ఈ పర్యటన నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బూమ్రాలకు విశ్రాంతి ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. అయితే శ్రీలంకతో వన్డే సిరీస్ కు సీనియర్ ఆటగాళ్ళంతా అందుబాటులో ఉండాలని గంభీర్[illegible]. సెలెక్టర్లను కోరినట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా హోమ్ సీజన్ కు ముందు అతను ఎన్సీఏ వేదికగా ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించాలనుకుంటున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే.. తాము శ్రీలంక టూర్ కు వెళ్లబోమని.. గంభీర్ పై బీసీసీఐకి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫిర్యాదు చేశారట.





## ఫీల్డ్‌లోకి దిగకముందే గౌతమ్ గంభీర్ మార్క్

### టీమిండియా వదిలేసిన టాలెంటెడ్ బౌలర్‌ను దించనున్న గంభీర్!

టీమిండియా హెడ్ కోచ్‌గా ఇంకా పూర్తి స్థాయిలో బాధ్యతలు తీసుకుని ఫీల్డ్‌లోకి దిగకముందే గౌతమ్ గంభీర్ తన మార్క్ చూపిస్తున్నాడు. ఈ నెల 27 నుంచి శ్రీలంకతో ప్రారంభం అయ్యే టీ20 సిరీస్‌తో గంభీర్ హెడ్ కోచ్‌గా ఛార్జ్ తీసుకోనున్నాడు. శ్రీలంకతో మూడు టీ20 సిరీస్‌తో పాటు మూడు వన్డేలు ఆడనుంది భారత జట్టు. ఈ సిరీస్‌ల కోసం నేడో రేపో జట్లను ప్రకటించనున్నారు సెలెక్టర్లు. అయితే.. ఈ ఎంపికలో కూడా గంభీర్ తన ముద్ర చూపించాలని భావిస్తున్నాడు. అందుకోసం ఓ టాలెంటెడ్ బౌలర్‌ను తిరిగిర టీమిండియాలోకి తేవాలని భావిస్తున్నాడు. దాదాపు మూడేళ్ల నుంచి టీమిండియాకు దూరంగా ఉన్న ఓ యంగ్ బౌలర్‌ను తిరిగి తీసుకొచ్చే ప్లాన్‌లో గంభీర్ ఉన్నట్లు తెలుస్తోంది. మూడేళ్ల క్రితం అంటే 2021లో శ్రీలంకతోనే చివరి సారి ఆడిన యువ బౌలర్ నవ్‌దీప్ సైనిని మళ్లీ టీమిండియాలోకి తీసుకోవాలని సెలెక్టర్లు గంభీర్ సూచన చేసినట్లు సమాచారం. జట్టు స్పీడ్ బౌలింగ్ స్ట్రెంత్ పెంచేందుకే గంభీర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. సైనిని టీ20 జట్టులోకి తీసుకుంటే.. మొహమ్మద్ సిరాజ్‌ను పక్కనపెట్టి.. కేవలం వన్డేలకు పరిమితం చేసే అవకాశం ఉంది. బుమ్రా, అర్షదీప్ సింగ్ ప్రస్తుతం టీ20ల్లో బెస్ట్ బౌలర్లుగా ఉన్నారు. షమీ రీఎంట్రీ ఇస్తే అతన్ని కూడా కదిపే ఛాన్స్ లేదు. ఇక మిగిలింది సిరాజ్ మాత్రమే. వన్డేల్లో సిరాజ్‌కు అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉంది. కానీ, టీ20ల్లో మాత్రం సిరాజ్‌కు అంత గొప్ప స్టాట్స్ లేవు. పైగా సిరాజ్‌కు సైని మంచి రీప్లేస్‌మెంట్ అవుతాడు. ఇద్దరు రైట్‌ఆర్మ్ పేసర్లే, వేగంగా కూడా దాదాపు ఒకే విధంగా ఉంటుంది. అయితే.. సిరాజ్ కంటే టీ20లకు సైని అయితే బెటర్ అని గంభీర్ భావిస్తున్న నేపథ్యంలోనే అతనికి మూడేళ్ల తర్వాత టీమిండియాలో చోటు దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. టీమిండియా తరఫున 2 టెస్టుల్లో 4 వికెట్లు, 8 వన్డేల్లో 6 వికెట్లు, 11 టీ20ల్లో 13 వికెట్లు పడగొట్టాడు సైని. హర్యానాకు చెందిన ఈ బౌలర్ ఐపీఎల్‌లో ఢిల్లీకి ఆడాడు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. ఈ ఏడాది అతనికి ఐపీఎల్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే అవకాశం రాలేదు. ఐపీఎల్ 2023, 2022లో కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయినా కూడా గంభీర్ అతనిపై చాలా నమ్మకం పెట్టుకున్నాడు. మరి సైనిని తిరిగి టీమ్‌లోకి తీసుకురావాలనే గంభీర్ ఆలోచనపై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

## గిల్ తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన బ్యూటీ!

క్రికెట్ కు సినిమా రంగానికి అవినాభావ సంబంధం ఉంది. చాలా మంది స్టార్ క్రికెటర్లు హీరోయిన్స్ ను పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలియనిది కాదు. విరాట్ కోహ్లీ-అనుష్క శర్మ ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇక పలానా క్రికెటర్లు, పలానా హీరోయిన్స్ తో రిలేషన్ షిప్ లో ఉన్నారని ఎన్నో వార్తలు మనం వింటూనే ఉంటాం. టీమిండియా స్టార్ శుబ్ మన్ గిల్ గురించి రోజూ ఏదో ఒక వార్త వింటూనే ఉంటాం. కొన్ని రోజుల క్రితం ఓ హీరోయిన్ తో శుబ్ మన్ గిల్ పెళ్లి జరగబోతుందనే వార్త వైరల్ గా మారిన విషయం తెలిసిందే.



తాజాగా గిల్ తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది ఆ బ్యూటీ. పూర్తి వివరాల్లోకి వెళితే.. శుబ్ మన్ గిల్.. టీమిండియాలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే అద్భుతమైన క్రికెటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అలాగే జట్టులో స్థానం సుస్థిరం చేసుకున్నాడు. ఆటతో ఎంత పేరు తెచ్చుకున్నాడో.. ప్రేమ వ్యవహారాల్లో కూడా అంతే పేరు తెచ్చుకున్నాడు. సారా టెండుల్కర్ తో పాటుగా ఓ హీరోయిన్ తో రిలేషన్ లో ఉన్నట్లు న్యూస్ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు ఏకంగా సీరియల్ హీరోయిన్ తో డిసెంబర్ లో పెళ్లి పీటలెక్కబోతున్నాడన్న వార్త హాట్ టాపిక్ గా మారింది. ఆ హీరోయిన్ పేరి రిద్దిమా పండిట్. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చింది. రిద్ధిమా పండిట్ మాట్లాడుతూ..'శుబ్ మన్ గిల్ కు నాకు ఎలాంటి సంబంధం లేదు. అతడొక గొప్ప స్పోర్ట్స్ పర్సన్ అని నాకు తెలుసు. అంతే తప్ప నాకు అతడి గురించి ఇంకేం తెలీదు. ఒకవేళ గిల్ ని కలిస్తే ఈ రూమర్ గురించి చెప్పి నవ్వుకుంటాము. గిల్ చాలా క్యూట్ గా ఉంటాడు. అయితే పెళ్లి వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అంటూ పెళ్లి రూమర్లపై క్లారిటీ ఇచ్చింది ఈ బ్యూటీ. కాగా.. గతంలో సచిన్ కూతురు సారా టెండుల్కర్, హీరోయిన్ సారా అలీఖాన్ లతో డేటింగ్ చేసినట్లు న్యూస్ వైరల్ గా మారింది.

# నన్ను వెనకుండి నడిపించారు: దూబె



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తనకు చాలా మద్దతు ఇచ్చారని టీమిండియా యువ ఆటగాడు శివమ్ దూబె తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024లో ప్రతి మ్యాచ్ నుంచి ఎంతో నేర్చుకున్నానని, జట్టులోని సహచరులు అండగా నిలిచారన్నాడు. టీ20 ప్రపంచకప్ భారత జట్టు గెలవడంతో తన పాత్ర ఉండటం ఎంతో గర్వంగా ఫీలవుతున్నా అని దూబె చెప్పుకొచ్చాడు. పొట్టి టోర్నీలో దూబె 8 మ్యాచుల్లో 133 పరుగులు చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో కీలక సమయంలో 16 బంతుల్లోనే 27 పరుగులు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శివమ్ దూబె మాట్లాడుతూ 'టీ20 ప్రపంచకప్ ప్రయాణం చాలా బాగుంది. ఫైనల్ మ్యాచ్ అత్యంత కఠిన సవాల్ అని చెప్పాలి. జట్టు విజయంలో నా పాత్ర ఉండటం గర్వంగా ఫీలవుతున్నా. మెగా టోర్నీలో ప్రతి మ్యాచ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. సహచరులు అండగా నిలిచారు. అభిమానులు నిరంతరం ఉత్తేజపరిచారు. ఫైనల్ మ్యాచ్లో జట్టు కోసం నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించే అవకాశం దక్కింది. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రయత్నించా. టోర్నీ ఆరంభంలో మాత్రం కాస్త ఇబ్బంది పడ్డా. ఆ సమయంలో కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ అండగా నిలిచారు. నా బలమేంటో చెప్పారు. వారి మద్దతు వల్లే రాణించగలిగా. నిరంతరం నా వెనకుండి నడిపించారు. నాపై వారికున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఆడా. భవిష్యత్తులోనూ జట్టు విజయాల్లో నా పాత్రను పోషించడానికి సిద్ధంగా ఉన్నా' అని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో శివమ్ దూబె ఆడాడు. చివరి మ్యాచ్‌లో 12 బంతుల్లో 26 పరుగులు చేశాడు. దీంతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇక జులై 27 నుంచి ఆరంభం అయ్యే శ్రీలంకతో సిరీస్‌లో అతడికి చోటు ఖాయం. నేడు బీసీసీఐ భారత జట్టును ప్రకటించనుంది. ఈ సిరీస్‌లో కూడా రాణిస్తే.. భారత టీ20 జట్టులో సుస్థిర స్థానం అవుతుంది. ఇప్పటికే రోహిత్, కోహ్లీ, జడేజాలు వీడ్కోలు పలికిన నేపథ్యంలో యువకులకు అవకాశాలు దక్కనున్నాయి.